The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. THURSDAY 25-1-1934

ఒక భాగము తిరువాత ప్రాతప్రతిక కోరినచో వెంటను పరిమితి లేదు.

సంపుటము ౧౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ మాఘ శు॥ ౧౦ గురువారము ౨౩-౪-౧౩౪౩ ఫ { సంచిక ౭౨

నిజాం రాష్ట్రాంధ్ర దేశం

పత్రికాధిపతులు వారిబాధ్యతలు

పత్రికా ప్రచారం అభివృద్ధిలో ప్రవేశించిపోవడానికి ప్రస్తుత పత్రికాధిపతులంతే బాధ్యులు. తెలుగు ప్రజలందరూ యిందుకు పూర్వపు వ్యాసాలలో మనవి చేశాను. అంతటితో ఊరుకోక పెట్టుబడి పెట్టగలిగి కనీసం 3 సంవత్సరముల వరకు ఒక్కపైసా లాభం రాకున్నా నష్టం వచ్చినా సహించగలవారే పత్రికా స్థాపనకు పూనుకోవాలి. ప్రస్తుతకాలంలో ఏదో ఒక పత్రిక పెట్టి సంపాదకత్వం తమ పుట్టుకతో పుట్టిన వంటి అనుభవం కలవారు పత్రికలు పెట్టడం వల్ల పత్రికల ప్రచారం తగ్గుతుంది. కాబట్టి శక్తి లేనివారు పత్రికా ప్రచారానికి పూనుకోకపోవడమే చాలా మంచిది.

పత్రికలు—వాని అంగబలం

ఇప్పటికి ఆర్థబలాన్నిగురించి చర్చించాం. ఇక మిగిలింది అంగబలం. పత్రికల సిబ్బందిని స్థూలంగా ఒక మోస్తరుగా మూడు భాగాలుగా విభజించవచ్చు. సంపాదకశాఖ, ముద్రణశాఖ—వ్యవహారశాఖ(Managing department)

సంపాదక శాఖ

సంపాదక శాఖలో సంపాదకుడు అతని సహాయులు, భాషాంతరీకరణ శాఖ, విలేఖరులు, వ్యాస పరిశోధకులు చేరుతారు. శరీరానికి తల ఎట్లా ప్రధానాంగమో పత్రికకు సంపాదకశాఖ అట్లా ప్రధానాంగం. ఒక పత్రిక యొక్క వ్యాప్తిలో చాలభాగం ఆపత్రికయొక్క సంపాదకశాఖమీద వారి ఆధారపడి వుంటుంది. అలాగే బలంగలదిగా లేకుంటే స్వచ్ఛమైన రక్తంలేని దేహంలాగే ఒనికేసుకుంటూ ఉండాల్సి వస్తుంది. కాబట్టి ఈ సంపాదకశాఖలో వుండే ఒక్కొక్క శాఖకు కావలసిన యోగ్యతలని గూర్చి చర్చించుట అవసరం గదా.

సంపాదకుడు

సంపాదకుడికి పారిశ్రామికరంగాన్నిగురించి తగినంత జ్ఞానం వుండాలి. ఎన్ని విషయాల్లో ప్రవేశం వుండాల్నో అన్ని విషయాలలో తగు ప్రవేశం వుండాలి. పత్రిక సంపాదకుడు భూగోళంలో వున్న నానా దేశాల రాజకీయ పరిస్థితులలో సంపూర్ణ ప్రవేశం వుండాలి. అదిగాక తన కాలంలో జరిగే చారిత్రక విషయాలలో పరిజ్ఞానం వుండాలి. వీలైనంత ప్రపంచ పరిస్థితులన్నీ గుర్తించి తెలుసుకోవాలి. వీటికి తగిన ప్రవేశం సాహిత్యంలో వుండాలి. ఆంగ్లమహాశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ విల్సన్ ఏమన్నాడంటే "పత్రికా సంపాదకుడు నాకు తెలిసినంతవరకు సర్వజ్ఞుడై వుండాలి. రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మతవిషయాలలో అతనికి ప్రవేశం కలిగి వుండాలి. లేకపోతే పత్రిక కొరగాని దవుతుంది" అని. పాఠకుల అభిరుచులను గ్రహించి ఇతర విషయాలలో వారికి అభిలాష కలిగేటట్లు వారి అభిరుచులకు అనుకూలంగా రాయాలి. నటుడు తాను ఆయా పాత్రల అనుకూలంగా ఎట్లా తన వేషం మార్చుకుని ప్రేక్షకులను రంజింపజేయాలో అట్లాగే సంపాదకుడు కూడా తాను స్వతంత్రంగా పత్రికలో లీనమయితే గాని, పాఠకులకు అభిరుచి కలిగించలేడు. ఈ విషయాన్ని మనకి "హిందూ" పత్రిక బాగా బోధిస్తుంది. హిందూ పత్రికా సంపాదకుడు పట్నంలోని పురుగులాగా అనిపించేటట్లుగా బయటికి కనిపించడు. ఈ నాడు ఇప్పటికిన్నా సంపాదకునికి ముఖ్యంగా విశ్వజ్ఞానం, లేఖకశక్తి (Journalism) ఇవన్నీ అంత లేకపోయినా కొంతైనా లేని సంపాదకుడు పత్రికకు లాభకరం గాకపోగా ప్రబల నష్టంకరం గూడాను.

భాషాంతరీకరణ శాఖ

మనదేశంలో భాషాంతరీకరణం కొంత కఠినమైనది. కొంత అనవసరమే. పత్రికలు ఈ విషయం ఎంతవరకు శ్రద్ధ తీసుకుంటాయో తెలిసినవారికి తెలుసుకుంటారు. అటు ప్రెస్ ఏజెంసీ, వార్తల్ని ఇంగ్లీషు నుంచి ఇటు స్థానిక వార్తల్ని ఉర్దూ నుంచీ భాషాంతరీకరించాలి. ఇక్కడి వ్యవహారికభాష ఉర్దూ కాబట్టి రాజకీయవార్తలు ఉర్దూలోనే ప్రకటించబడతాయి. ప్రభుత్వ ప్రకటనలు కూడా ఉర్దూలోనే వారి వార్తల్ని పంపుతారు. వీటన్నిట్ని తెనుగులోకి తీసుకొని వేయడమే కాకుండా ప్రెస్ ఏజెంసీ పేర్లతో వచ్చే వార్తల్ని తెనుగులో వేయాలి. కాబట్టి ఈ మూడు భాషల్లోనూ ప్రవేశం వుండాలి. ఇది మనదేశంలో తెనుగుపత్రిక వరకు.

విలేఖరులు

విలేఖరుల్ని పెంచి పెంపొందించుకునేంత శక్తి లేదు మనపత్రికలకి. ఎక్కడెక్కడి కొత్త వార్తలు తెలిపేవారు, విద్యారంగంలో, పరిశ్రమలలో మొదలైనవాటిని కనుక్కుని వచ్చే విలేఖరులు కావాలి. అట్లానే మనకి దక్షిణాది పత్రికలకు నివేదిక పంపే వారిని ప్రోత్సహించాలి. వారికి పత్రిక ఉచితంగా యివ్వడం వారు రాసే వార్తలను సరిగా ప్రచురించడం వారికి యిచ్చే గౌరవం. వారికి రాసిన వ్యాసాలకి కృతజ్ఞత తెలుపుతూ మంచి రాసిన్యూస్ లను ప్రోత్సాహ పూర్వకంగా రాయడం మొదలగు వాటివల్ల వారిని పత్రికల్లో ప్రోత్సాహపరచవచ్చు. కేవలం ఆసక్తిగా రాసేవారికి అప్పుడప్పుడు కొంత పారితోషికం ఇస్తే వ్యాస రచయితలను పత్రికలవారు వలయముగా ఆదరిస్తారు. కాని అంత ఆదరణ కూడా ఇటుగానే ప్రోత్సాహ పరచాలి.

ఇక పోతే నిర్ణయించే వారికి చెప్పాల్సినవసరం లేదు. వ్యాసాల్ని చదివి విషయగ్రహించి మంచిచెడ్డలు నిర్ణయించగలశక్తి సంపాదకుడికి వుండాలి.

ముద్రణశాఖ

ముద్రణశాఖలో కంపాజిటర్లు, ప్రూఫ్ రీడర్లు మిషన్ మెన్ చేరుతారు. కంపాజిటర్లు కావలసినంతమంది వుండాలి. పని ఎక్కువైనప్పుడు ఆలస్యం చేయకుండా పత్రిక సకాలానికి వెలువడేటట్లు చూడాలి. కాబట్టి పత్రిక ఎంత ఆలస్యం కాకుండా వెయ్యాలంటే పత్రికయొక్క అక్షరాలు బాగావుండాలి. తరువాత అచ్చుకూడా శుభ్రంగా వుండాలి. అచ్చు తప్పులు సాధ్యమైనంతవరకు లేకుండా చెయ్యాలి. దీనికోసం మంచి కంపాజిటర్లు, ప్రూఫ్ రీడర్లు, మిషన్ మెన్ లను నియమించాలి. వీరివద్ద లోపం లేకుండా చేస్తే యిక్కడికి చాలు.

వ్యవహారశాఖ (Managing Department)

ఈ శాఖలో మేనేజరు, అతని సహాయులు, అకౌంటెంటు పేపరు డిస్ట్రిబ్యూటర్లు—ప్యూనులు చేరతారు. మేనేజరు, అకౌంటెంటు, ఈ యిద్దరూ మంచి చతురులుగా వుండాలి. చందాదారుల వద్దనుంచి చందా వసూలుచేయడం, ప్రకటనలను సంపాదించడం మొదలైన చాలా వ్యవహారాలు యితరులకు తెలియకుండా చూడాలి. పత్రికా సంస్థను సరిగా నడిపించే నిర్వహణ సామర్థ్యం గలవారే పత్రిక సంపాదకుడి సహాయకుడుగా వుండాలి. వీరి పర్యవేక్షణ (Supervision) వుండాలి. వీరన్నిటికీ మేనేజరు బాధ్యుడు. ఎప్పుడు అడిగితే అప్పుడు లెక్కల పరిశీలన (Audit) కు సిద్ధంగా వుండేట్లు వుండాలి. అకౌంటెంటు ముఖ్యంగా పత్రిక లెక్కలన్నీ "Double entry" పద్ధతిలో వేస్తుంటే మంచిది. లెక్కలు అడిగినప్పుడల్లా చెప్పగలిగే సమర్థులుగా వుండాలి. దానితో పాటు మన శాఖ వివరాలు కూడాను అకౌంటెంటు ఇక మిగిలిన వారి విషయం అంతగా చెప్పాల్సిన పనిలేదు.

ఇతర విషయాలు

సాధారణంగా అన్ని పత్రికలలోనూ ఆయాస్థానాల్లో నియమించే వార్తాహరులు పత్రికలకు వార్తలు పంపుతుంటారు. మనదేశంలో పత్రికలకు వారి పాతిక పోటీలు లేవు కాబట్టి అంతగా నష్టం వస్తుందని చెప్పడానికి వీల్లేదు. వారితోబాటు వ్యాపార ప్రకటనలకు పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ పత్రికాధిపతులు తగిన ప్రతినిధులను నియమించి, చందాదారుల సహాయంతోనూ పత్రికల్ని సాగించాలి. ప్రతి పత్రిక్కీ పైన చెప్పినంత సిబ్బంది అవసరంలేక పోవచ్చు. పరిస్థితుల్నిబట్టి తగ్గించుకోవచ్చు. కాని పనులపంపకం (Division of labour) మాత్రంలో భాగాల్ని బట్టి వుండాలి. ఏ శాఖవారు ఆ శాఖపనిలో అనుభవం గలవారుగా వుండాలి. ఇంతవరకు పత్రికాధిపతులే స్వయంగా సంపాదకులవడం ఎక్కువ. ఇది చాలా మంచిది.

—— —— జంఘాలుడు.

ఓరుగల్లు: హనుమకొండ

25-1-34

[కొండపాక కనకయ్యగారు]

ఈ ప్రసిద్ధ చారిత్రక స్థానములు పూర్వము కాకతీయ సామ్రాజ్యమునకు కేంద్రస్థానములుగ నుండెను. వాని పూర్వ ప్రతాపమే కనబడుచున్నది. ఇట్టి చారిత్రక ప్రదేశములకు సంబంధించిన కొన్ని చారిత్రక విషయముల నిచ్చట వ్రాయుటకు ప్రయత్నించుచున్నాను.

సుప్రసిద్ధ కాకతీయ ప్రోలరాజు సామ్రాజ్యమును నాటి కాలమున హనుమకొండ ముఖ్యపట్టణముగ నుండెను. అనంతరమతని పుత్రుడగు రుద్రదేవుడు ఓరుగల్లును రాజధానిగ జేసికొనెను.

ఇక కొంత హనుమకొండలోని ఆలయముల గూర్చి వ్రాయుదము. ఇట్టి హనుమకొండలోనే ప్రసిద్ధిచెందిన సహస్ర స్తంభ దేవాలయమున్నది. ఇయ్యది కాకతీయ రుద్రదేవునిచే కట్టించబడెను. ఇదియు రెండు హనుమకొండకు గర్వకారణమైనది. ఇయ్యది ఓరుగల్లునకు దక్షిణమున నాలుగుమైళ్ల దూరమున నున్నది. ఇట్టి సహస్రస్తంభ దేవాలయము లోనివిగ్రహాలు, శిల్పములు ఆకాలపు నాటి శిల్పులనైపుణ్యాన్ని తెలియజేయుచున్నది. శాలివాహనశకము ౧౦౭౬ లేక ౧౧౬౨ — ౧౦౬౩ క్రీ. శ. లో ఈ యాలయము పూర్తియయ్యెను. ఇంకొక గొప్పశాసనముకలదు. దీనిని వ్రాసినది సందేశకవి రామేశ్వరదీక్షితుడు. ఇందు రుద్రదేవుడే ప్రోలరాజు కుమారుడని, అతని జనకుడు ప్రోలరాజని తెలియుచున్నది. ఇందుకుదాహరణము పేర్కొనబడినది. పెంపెనహూరి శాసనమును శాసనమునకు సంబంధించిన విషయములను. రెకటించినను వేయిపడగల (Fleet) దొరగారి శాసనమును చదివిచూచి కాకతీయవంశ చరిత్రమునకు ఆధారభూతమగు (Bed rock) దానినని నాడిందు తెలిపిరి. ఇట్టి ఆలయము వలన ముఖ్యమైనదేమనగా. ఇది రెండు ఆలయముల మధ్యభాగమున నున్నది ఇట్టి ఆలయము శివుడు, విష్ణువు మరియు సూర్యుడు మొదలగువారికి దేవళముల సంబంధించినదని స్పష్టపడుచున్నది. ఆలయములో ఉండెడి విగ్రహములలో కొన్ని కొల్లగొట్టబడినవి. విగ్రహముల కొంతవరకు నాటి నాగరికతకు జనుల యభిప్రాయములకు ఆచారములకు సాంప్రదాయములకు నిదర్శనముగానున్నవి. శాసనములో హనుమకొండయను పేరుకు సంబంధించినది. ఆలయములోని శాసనము నాటి శిల్పకళ, మాటోటులను చారిత్రక విషయముల నుదహరించుచున్నది.

కొంత ఎత్తున్నట్టి దేవాలయము నుగూర్చి గమనింతము. హనుమకొండకు పడమరభాగమున నున్నదని నిశ్చయింపవచ్చును. ఇయ్యది జైనాలయము. ఆలయభాగమంతయు పర్వతమయ ప్రదేశము. ఆలయమునకు సంబంధించినవి జైన విగ్రహములు. నాటి దర్శనీయములు. అంతియేకాదు ఆలయములో యుండెడు శాసనము చాల ముఖ్యమైనది. ఇందు ప్రసిద్ధముగా ప్రోలభూపాలుడు జైనమతాభిమానియని పేర్కొనబడెను. ఇట్లుపద్మాక్షి యను దేవత, ఆలయములో నాక విగ్రహము దర్శనీయము. ఇయ్యది పద్మాక్షిదేవళమని యున్నది. ఆలయమునకు సంబంధించినయొక గుండము కొండక్రింది భాగమునకున్నది. యిట్టు ప్రోలరాజు కాలమున సిద్ధేశ్వరాలయము అత్యంత వైభవోత్సవములతో వెలసిల్లుచుండెను.

అనంతరము సిద్ధేశ్వరాలయము. ఇయ్యదియు జైనాలయమే. దీనిచెంత నొకకొలనువంటి తటాకమున్నది. ఈ ఆలయమునకు సంబంధించిన కొన్ని శిల్పరూపములు దర్శనీయములు.

ఇచ్చట కొన్నియో శిలాద్వారములుకూడ దర్శనీయములు. పింపెంచిన పట్టికొటలున్నవి. పట్టణమును సంరక్షించుటకు ప్రాకారములుండెను. ఇచ్చట సైన్యము లుండెడిదనియు శ్రీమాన్ శేషాద్రిరమణకవులు తమ కాకతీయ సామ్రాజ్యమను గ్రంథములో చెప్పిరి. ఇట్టి కోట గణపతిదేవుని కాలమున మొదలిడబడెను. రుద్రమదేవికాలమున బలవత్తరముగా జేయబడెను.

ఇకకొంత ఓరుగల్లు దుర్గమునుగూర్చి గమనించుదము. ఇది గణపతిదేవుని కాలములో కట్టుటకు మొదలిడబడి రుద్రమదేవిచే పూర్తి చేయబడెను. దుర్గము రెండు సింహద్వారములతో గూడుకొనియున్నది. లోనిది రాతికోట యనబడును. బయటికి దృశ్యమానమున్నది మట్టికోట మట్టికోటనే భూమికోటయని యనుచుందురు. సింహద్వారములు చాలబలవత్తరమై యుండెనని ప్రతాపరుద్రుని కాలమునందు ప్రభుత్వంలో నెలకొనియుండెను. పరిపూర్ణ చరిత్రమువలన చక్కగ బోధపడుచున్నది. రాతికోటను నాలుగుద్వారములున్నవి. ఉత్తరపు దక్షిణ ద్వారములు మూయబడియున్నవి. ద్వారముల కిరువక్కల సింహపు విగ్రహములు. శిల్పియొక్క నటనా చాతుర్యమును వెల్లడించుచున్నవి. ఇట్లు దుర్గము దర్శనీయము. దుర్గములో నొకపోట ఏకశిలయని యొకశిలా ప్రదేశమున్నది. అట్టి శిలవలననే ఓరుగల్లుయని పేరువచ్చెనని చరిత్రకారులు వ్రాయుచున్నారు.

దుర్గములో కొన్నియో కొలనులు బావులున్నవి. ఇయ్యవి నాటివేయని స్పష్టపడుచున్నది.

దుర్గ మధ్యభాగమున యొక దేవాలయమున్నది. అయ్యది గణపతిదేవుని కాలములో మొదలిడబడెను. కానిపూర్తి చేయబడకపోయెను. దుర్గమును లోపడబడినప్పుడు ఈ యాలయము శిథిలమయినదని స్వయంభూ దేవళమునకు సంబంధించిన శాసనములు క్రమముగ పరిశోధింపబడుచున్నవి. కొన్ని శివాలయములున్నవి. ఆలయములలో, తంభునిగుడి ప్రకాశసమయము. తంభుని గుడిలోని శిల్పము, సరసులు నాటి శిల్పకళాప్రపూర్ణుల శక్తిసామర్థ్యముల జాటుచున్నవి.

దుర్గములో శిలాప్రభానువనమని యూహింపబడు భవనమున్నది. ఇదియే చిత్రాపుభానుదర్బారు యనియుకూడ పేర్కొనబడుచున్నది. పదునైదవ శతాబ్దమున చిత్రాపుఖానుడు (సితాపఖాన్) ఓరుగల్లును ప్రతినిధియై యుండెనని బోధపడుచున్నది. అనగారము, ఇతేము, వల్లగొండ, ఖమ్మం మెట్టు, ఓరుగల్లు ప్రాంతములను జేర్చి పాలించెనని చరిత్రకారులు వ్రాయుచున్నారు. చిత్రాపుఖానుచే స్థాపించబడిన శాసనము. ఆతనిచే గుడిమండపము చేయుము. అతని పరాక్రమ ధైర్యసాహసములు గమనార్హమై ఈ శాసనములో నాతనియొక్క సౌందర్యాతిశయములు, పుత్రకుల ధైర్యసాహసములు పేర్కొనియే ఆనందయుతుడై ఓరుగల్లును జయించిన విధానాదులు వ్రాయబడె.

ఇట్లు నాటి ప్రతాపమును జూపు ఓరుగల్లు నేడును దర్శనీయమై యున్నది. ఇంకను శిథిలస్వరూపములైన విగ్రహములు కొన్నియో గానబడును. ఇట్టి చారిత్రక ప్రదేశములను దర్శించి, ఆంధ్రుల చరిత్రను వర్ధిల్లుటకై "తెన్నేటి" ప్రతిరూపముగ ప్రయత్నించుట యుక్తము.

ఇట్టి కాకతీయులనాటి శాసనముల వెన్నియోగాని, పరిశోధించి ప్రకటించుటచే, ఈ పరిశోధన పనికి శ్రీమాన్ శ్రీ శేషాద్రిరమణకవుల కెంతయు కృతజ్ఞులము. నాయీ వ్యాసమునకు ఆధారభూతమైనట్టి శాసనముల నెన్నిటికో పరిశోధించి, కాకతీయులచరిత్రనంతయు వెలుగులోనికి తెచ్చిరి. కొంత వరకు వారికీ కృతజ్ఞుడను.

వర్తమాన ప్రజలనివేదనము

జటప్రోలు సంస్థానమున శ్రీ శ్రీ బొబ్బిలి రాజాగారు

వారికర్పించిన స్వాగతపత్రము

ఉ. స్వాగతమాన్యపాలకుడ! స్వాగత
మోయి యశోవిశేషుడా!
స్వాగతి మాన్యపాలకుడ! సత్కృతి
గాయక కల్పకంబ! మేల్
స్వాగతమయ్య శ్రీకృష్ణచంద్రమ!
పండిత పారిజాతమా! మా
స్వాగతమందుకొమ్ము! దయ వారిధి
బొబ్బిలి కృష్ణరాట్ప్రభూ! ౧

[illegible]

ఉ. శ్రీరామధరణీపతుల్ [illegible]

సీ. [illegible]

గీ. [illegible]

[illegible]

జటప్రోలు సంస్థానం ... [illegible]

గుర్బర్గలో ప్లేగు

[illegible]

—[illegible]

గంజాయివలన మరణము

[illegible]

[illegible]

చెప్పనలవిగానివింతపురుగు

[illegible]

[illegible]

ఆంధ్ర గ్రంథమండలి

మారీసుపేట, తెనాలి.


స్థాపితము 1928

రాబోవుచున్నది. [illegible]
శ్రీమదాంధ్ర మహాభారతము శాంతిపర్వము
[illegible]

	భాగ 1 కి		3 భాగాలు
చందాదారులకు	0-11-0	...	2-0-0
ఇతరులకు	1-0-0	...	2-8-0
లైబ్రరీలకు	2-4-0	...	2-4-0

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

వివరములకు:—
కె. ఎం. డి. ప్రసాదరావు, బి. ఎ.
ప్రొప్రయిటరు



జాబులు

మాల్గుజారి మాఫీలు

సరఫుఖాసు ప్రజల యిక్కట్టులు

గత మూడు వర్షములనుండి కాల పరిస్థితుల ననుసరించి ౧౩౩౧ ఫ॥ రెండుకిస్తులలో నూటికి ౫౦ లు సన్ ౧౩౩౨ ఫ॥ మొదటి కిస్తులో నూటికి ౫౦ లు రెండవకిస్తులో నూటికి ౫౦ లు మాఫీయిచ్చినది సర్వజనవిదితము. అదేమి దురదృష్టమో యీ మాఫీ సరఫుఖాసు వారు మంజూరుచేయలేదట. సరఫుఖాసు కమేటి వ ఏనుంతగిరిపు ఖుసుమాను సరఫుఖాసున చెల్లదట. కనుక గత రెండు వత్సరములలో యథావిధిగా రకము వసూలుచేసిరి. సన్ ౧౩౩౧ ఫ॥ లో కొందరు రైతులు తమకు ప్రభుత్వమునుండి మాఫీ దొరకవలసిన రకము చెల్లింపక కేంద్రప్రభుత్వమున ఫిర్యాదు చేసిరి. సంవత్సరము దాటిన తరువాత యెంతో ప్రయత్నము పై మాఫీ దొరకెను. ఈమాఫీ సన్ ౧౩౩౨ ఫ॥ లో గ్రామములోను విద్యావంతులు మజూరాతీనిగాని గౌంగటి తమ మాఫీ గ్రామాధికారుల ఇతరాధికారుల నోటిలోపడినది. సన్ ౧౩౩౨ ఫ॥ మాఫీ దస్త్రమింతవరకు సరదావనుండి రాలేదు. తెలిసికొనుటకు యత్నించినగూడ నమ్మదగిన మాట తెలియుటలేదు. ఈ వత్సరముగూడ యథావిధిగా రకము పూర్తిగా వసూలుచేసినారు. రైతులు సరకారునుండి మాఫీ అయిన భాగము చెల్లించమనినను మాఫీ ఖుసుమానుసరఫుఖాసులో ఇచ్చుటకు లేదు గనుక మీరు రకము పూర్తిగా చెల్లింపవలెను. చెల్లింపలేని మీ ఆస్తిని వశ పరుచుకొనెదమని బెదరించి లొంగదీసినారుగాని ఆదేయిచ్చిరేమో! గ్రామాధికారులు యిను సరకారు సమ్మతమైన కొంత రైతులదగ్గర మాఫీ దొరకవలసిన భాగము వసూలుచేయలేదని వుండినారు. మాఫీకై ప్రతి వత్సరము రైతులు కేంద్రప్రభుత్వమునకు ఫిర్యాదు చేసి న్యాయమును పొందుటయనిన యెంతకష్టమో! పూర్తిగా హింసపడు మాఫీ పొందుటకై ఫిర్యాదుచేయబోవ బూతల్లి గండము లనేకములు గలవు. వాటిని యిచ్చట వ్రాయుట అనవసరము.

సరఫుఖాసు పరిస్థితులే యిట్లుండె జాగీరు పాయగా ముక్తగుజారు ఖుసుమానుల పరిస్థితి తెలిసికోవలెను. ఇకముందు ప్రభుత్వము వారు విపరుమారు పెదలనో వారి అనుమతిలో సరఫుఖాసు జాగీరులకు మొత్తము రాజ్యమున జరుగునట్లు యేర్పాటుచేసిన బాగుండును.

ఇట్లు

... తాలూక నివా

"అహింసా పరమోధర్మః"

(గృహుడు)

చితగుప్తుడు యముడు భూలోకములో గోలకొండ పత్రికయందు మానవుడు మాంసము తినవచ్చునా లేదా యను విషయమునుగురించి చేయుచున్న చర్చను నేను ఆలోచించి ... మాంసము తినవచ్చునని వాదించు చిత్రగుప్తుడును మాంసభక్షణ వలదని వాదించు యముడును నరువురును శాస్త్రములనుండి ... చూపుచు రెండుతెగ వాదములను బలపరచుచున్నారు. ... శాస్త్రములలోనున్నవి విశేషమేయిది. శాస్త్రములలో అస్పృశ్యత అస్పృశ్యత నివారణకు ... బాల్యవివాహములకు ... వితంతు వివాహ నిషేధమునకు ... శాస్త్రములో ప్రమాణములు ... శాస్త్రసమ్మతము లేలకాకుండును? సర్వలోకములకు ... చిత్రగుప్తుడు ... యముడు ... అన్నిము శాస్త్రములందు కలవు.

శాస్త్రవ

... కాని విచారమగుచున్నది!

... నేటికిని మీకు ఆహారములు కల్పించుచున్నారు. అచ్చుపుస్తకములలోనున్న సంస్కృత వాక్యము లన్నియు శాస్త్రములని భ్రమపడుచున్నారు. వాస్తవముగా భారత భాగవత రామాయణగాధలన్నిటికిని నేను అర్థముగలను. విజయుని భారత యుద్ధము భగవద్గీత యుద్ధముకాదు. మానవుని హృదయాంతరమందు మంచి చెడు ప్రవృత్తులకు జరుగుపోరాటమునే యుద్ధముగ మనోరంజకముగ వర్ణింపబడినది. సత్యమునకు అహింసాధర్మమునకు వ్యతిరేకమైనది ధర్మము కాజాలదు. శాస్త్రసమ్మతము కాజాలదు. అచ్చుపుస్తకములన్నియు శాస్త్రములు కాజాలవు. గ్రహింపుడు మహాత్ముల ఆత్మానుభవమే శాస్త్రము. ఇపుడు మాంసము తినవచ్చునా కూడదా యను విషయమునకు వత్తము. ఎవరు కొంతహింసచేయక జీవింపజాలరు. కాన మాంసమేల తినగూడదని చిత్రగుప్తునివాదన. సముంజసముగ లేదు. జన్మయే పాపమువలన గలుగుచున్నది. జన్మించినవాడు యేదియో యొకకర్మచేయక తప్పదు. సర్వకర్మలు పాపభూయిష్ఠములైనవియే. ఆత్మహత్య చేసికొనిన విముక్తుడగునని చిత్రగుప్తుడాలోచించుచున్నాడు కాబోలు. అప్పటికిని ముక్తిలేదు.

ముక్తిమార్గమేది?

నేను అర్జునకు గీతబోధించి నిరతిశ కేవలము ... సకలజనులు తరించగలందులకే బోధించితిని. నిష్కాములై కర్మలచేసిన ఎవనికిని పాపము అంటదు. అహింసామార్గము నవలంబించి నాసత్యస్వరూపము గ్రహింపుడు. అహింసాధర్మము పూర్తిగా పాలింప ఈదేహముతో శక్యముగాదు. గాన హింసచేయవలసినదే. మాంసము తినవలసినదేయను వాదన యెండివాదన. మానవుడు తనశక్తిసామర్థ్యము కొలది హింసనుండి తప్పించుకొనుటకే సతతము ప్రయత్నించవలెను. పాలుత్రాగుట చెప్పులు ఉపయోగించుట పట్టువస్త్రములు ధరించుట హింసాకార్యమని జానము నీకు కలిగిన వానినిగూడ విసర్జించుము. ఇవి ఉపయోగించుచున్నావు గాన మాంసముగూడ తినెదనని వాదించుట సమంజసముకాదు. కామ క్రోధ లోభ మోహాద్వేషములు మొదలగు దుర్గుణములు కలిగియుండుటగూడ హింసయేయగును. గాన ప్రతిమనుష్యుడు ప్రయత్నముగా మాంసభక్షణమాని సాత్విక గుణముల నలవరచుకొనుచు క్రమేణ సర్వకర్మలు సర్వకర్మఫలము నాకర్పించి నిమిత్తమాత్రులుగా నిర్లిప్తతతో తమ కార్యముల నెరవేర్చుచో ముక్తిపొందగలరు.

నేను అనేకభూతముల సృజించుచున్నాను పోషించుచున్నాను సంహరించుచున్నాను. కాని నీకు పాపపుణ్యములు నాకంటవు. ఏలనన నేను నిష్కామకర్మ చేయుచున్నాను కనుక. అనేకశాస్త్రములు జదివి వదవివాదములు చేయుచు మలినహృదయులై భూలోకజనులకై నేచేసిన యీ మహోపదేశము ననుసరించి అహింసాధర్మమార్గము నవలంబించి సత్యస్వరూపుడనగు నన్ను తెలిసికొని మీ జన్మసార్థకముచేసికొని ధన్యులయ్యెదరు గాకయని యాశించుచున్నాను.

యిశ్తెహార్

దీనివల్ల తెలియచేయుటమేమనగా హుజూరు ఆబుకారి బల్దాన సికింద్రాబాదు వగైరే మెదకు అత్రాపుబల్దా వ మహబూబునగర్, తాలూకా భోనగీరు వ పట్ట బీపేట, రాజంపేట వ మాల్ తుమ్మెద తాలూకా కామారెడ్డి వ యెల్లారెడ్డి జిల్లానిజామాబాదు వ జిలేకరీంనగరు వ జిలే వరుభనిలో మద్రాసుసిస్టము జారీ అయివున్నది కావున యేవ్యక్తియింతెజాము అయిత మదరాసు సిస్టము పైన అయినదో వాకవేళ ఆవూరులలో నంబర్లు వేయకుండ గీయుటము వగైరా యెవ్వరైన మొగుబరీచేసినట్లయితే మొగుబరుకు జరెతావాలో సగము హిస్సా (౧౦౦) రూపాయలవరకు యినామువలె యివ్వబడును.

ఆ మొగుబరు దరుఖాస్తు మొగుబరీలో వారిపేరు మరిన్ని వంటపేరు లేక సర్వేనంబరు వ్రాసిటప్పాజిరియాన మొహతమిము జిలాకు లేక మహకమాజామతుకు పంపవలెను. సదరు దరఖాస్తులో యెన్నిరోజులనుంచి గీస్తువున్నది లేక గీయుటము అయ్యేవుంటె యెన్నిదినముల అయినది సరాహాతుచేయవలసినది. మొగుబరుచేసే వానిపేరు రహస్యముగా వుండబడును. యెవ్వరికి తెలియచేయబడదు.

మదద్గారునాజం ఆబ్కారి

౫౦౦ వాలంటీర్లు కావలెను

మహాత్మా గాంధీగారు హైదరాబాదుకు వచ్చుసందర్భమున సుమారు ౫౦౦ వాలంటీర్లు కావలయును, కావున యోగ్యులగు సహాయముల సేవజేయ నిచ్ఛపడెడువారందరు వెంటనే హరిజన సేవకసంఘపు కార్యదర్శిగారికి ఫిబ్రవరి ౧ వ తేదీలోపల పంపవలయునని ప్రార్థన

యల్. ఆర్. దాస
హైదరాబాదు హరిజనసేవక సంఘము
లింగంపల్లిరోడ్డు

చొప్పను తినుపురుగు

శ్రీయుత గోలకొండ పత్రికాధిపతిగారికి మనవియిదివరా: జిల్లా ఆత్రాఫుబల్దా తాలూకా షహాబాద, సరపుఖాను లోచేరిన మపుజే ఆగునూ రెడ్డిపల్లిఅను గ్రామంలోను మరియు యింకకొన్ని చుట్టుపట్ల గ్రామములలో ఒకవిధమగు కీటకము పుట్టి వుండి చొప్పమొప్పలు, గడ్డిసప్పలు, ధాన్యపు గరిశెలు సర్వనాశనం చేస్తువున్నవి. యింక కొన్ని దూరప్రాంతములలో యీ బాధచే యాపటకొంది. అన్ని చేపహించుటకు పున్నారనిపించుచున్నాము. ఇక ముందు వ్యవసాయ కృషివలులను మాత్రము చాలాబాధ కలుగకయేమి అవును.

అయితే మరియింకొక విషయము సర్కారువారువారు యెటు చెల్లించగలరో, పశువుల సంరక్షణ యేరీగ కాగలదో రైతుల జీవనాధారమేమో తోచినదికాదు. ఇట్టి ప్రాంతములపలే అధికపన్నులు అసలేలా యీలాటిఅవస్థలు. యెన్నడుకనివినని యిటేమిచిత్రమో మిగుల ఆశ్చర్యకరముగా వున్నది.

స్థానిక వార్తలు

ఒకరి యధీనములో మరియొకని సొత్తు

హి. ఘ. ఏ. నిజాం ప్రభుత్వమునందు పోలీసుశాఖ తరఫున ఒకరియధీనములో నుండు మరియొకని సొత్తును ప్రభుత్వమువారు వశముచేసికొను విషయమై యిప్పటినుండు విధులను మరికొన్ని విధులను చేర్చినారు. ఎవరైన పోలీసు అధికారికి తన అధికారమును చెలాయించునపుడు ఒకరివద్దనుండి మరియొకరి సొత్తుగలదను అనుమానము తటిచినచో ఏమేమివస్తువులు అన్నున్నవో ఒకపట్టికను తయారుచేసి అందులో అవస్తువుల విలువను కూడ తనకు న్యాయముగా తోచినదానిని తెల్పి అవస్తువులు ఎవరివద్దగలవో ఆతని దస్కతుతోగూడ అపట్టికను జిల్లా యొక్క పెద్ద అధికారికి పంపవలెను. ఆపెద్ద అధికారికి ఆ సొత్తు యుంచుకొనుటకు ఉంచుకొన్నవానికి హక్కు లేదనియు. అది ప్రభుత్వమునకు చేరవలెననియు తోచినపక్షమున ఆ అధికారి ఒకరిద్దరు అధికారులను నియమించి ఆవిషయమును విచారణ చేయింపవలెను. విచారణ పూర్తియైనపిమ్మట ఆఅధికారికి ఆసొత్తు ప్రభుత్వమునకే చేరవలెనని తోచినపక్షమున అయిన నివేదికను వివరములను అన్నిటిని ప్రభుత్వమునకు పంపవలెను. వస్తువుల నుంచుకొన్నవాడు నాటి హక్కుదారుడు కానిచో ప్రభుత్వమువారికి సంతృప్తి గల్గినపిమ్మట తదనుసారముగా ఆజ్ఞ నిచ్చెదరు.

క్రొత్త రోడ్డు

ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి ఉత్తరమున నిజాంషాహి మెయిన్ రోడ్డును గోషామహల్ మెయిన్ రోడ్డుతో కలుపుటకై క్రొత్త రోడ్డొకటి ౪౦ అడుగుల వెడల్పుగలది వేయబడుచున్నది. దీనిఖర్చు రూ ౩౦౦౦౦ లు అని అంచనా వేయబడినది.

నిజామియా అబ్జర్వేటరీలో మాకు

బేగంపేట నిజామియా అబ్జర్వేటరీలో సీస్మోగ్రాఫు జనవరి ౧౬ వ తేది సోమవారము మధ్యాహ్నము ౨ గం. ౪౦ ని. లకు అనిరి నిమిషకేన మానును సూచించెను. మాను కొన్ని సెకండ్లకాలము యుండెను సీస్మోగ్రాఫు సూచులును గడియారముమున్న పనిచేయుచుండ నిలిచిపోవుట తటస్థించెను. అబ్జర్వేటరీ అధికారులు ధారపము హైదరాబాదుకు తూర్పునకు సుమారు వేయిమైళ్లకు రిముల నుండెనని తలచుచున్నారు.

సెంట్రల్ బ్యాంకు లాభములు

మొత్తము లాభములు నిలకతోటి రూ ౧౧౫౦౪౬౯ ఱ పద్యకాలములో చెల్లింపబడిన డివిడెండు రూ ౧౦౦౬౯౪౨౬ ల. అఖరు డివిడెండు రూ ౧౦౦౬౯౪౨౬ లు. సూపర్ టాక్సు చెల్లించుటకై ప్రత్యేకముంచబడినది రు ౫౦౦౦౦ భూములకొనుటకై బడు అనుకొనుసింకింగుఫండుకై వేరుచేయబడినది ౩౦౦౦౦౦ నిలువ రు ౧౪౭౬౦౧౧ లు.

శ్రీ మన్నెముకొండ జాతర

[ఒకవిలేఖరి]

మాఘ శు॥ పౌర్ణమినాడు రథోత్సవము కొగలమ తగు ౧ది జాతర అపురో జాలదనుక జరుగును. ఈసంవత్సరము జనులు పైకి వెళ్లుటమునకు సడకు వేయబడియున్నది.

నగరములో సంక్రాంతి యుత్సవము

(విలేఖరి)

నగరములోని సనాతనధర్మసంఘము పక్షమున సంక్రాంతి సందర్భమున రెండు సమావేశములు ఏర్పాటుచేయబడినవి: వానిలో మొదటిది.

పురుషుల సమావేశము

ఇది మాఘ శు॥ ౧ నాడు గౌలిగూడెములోని రామమందిరమున సాయంత్రము ౪ గంటలవేళ జరిగినది. జోషి వామనరావుగారు, పండిత గిరిరావు, జ్యూడిషల్ కమిటీ న్యాయమూర్తి గారు, శ్రీపతరావు బి. ఏ. బి. ఎల్. హైకోర్టువకీలు (శాసననిర్మాణ సభాసభ్యుడు) మున్నగువారువచ్చిరి. శ్రీవిశ్వనాథజవా అనువారు వాగ్మిసియమపిమీద మహోపాధ్యాయులతో ప్రార్థనచల్పిరి. తరువాత రంగురంగుల పూలతో సభ్యులు సత్కరించి ఆశీర్వదింపబడిరి:

స్త్రీల సమావేశము

శుద్ధ ౩ నాడు జోషి వామనరావుగారి గారి యింటివద్ద మందిరమున నగరములోని వివిధప్రాంతములనుండి స్త్రీలు దయచేసిరి. వచ్చినవారందరికిని సౌ. ముక్తాబాయి గారు గారును శ్రీమతి చంద్రకోబాయిగారును సోదరీమణులందరిని పసుపుకుంకుమలతో సత్కరించిరి. సుమారు ౩౦ మంది సోదరీమణులు తాము తయారుచేసిన శిలలను ప్రదర్శించిరి. వీరిలో ఇద్దరికి బహుమానములివ్వబడెను. బహుమానములు పొందినవారిణులు: (౧) సౌ. రమాబాయి గంగాఖేడకర్ (౨) సౌ. అనసూయాబాయి. ఈబహుమానములు "మహాచేష్టోపాధి" అను మరాఠీపుస్తకములు: స్త్రీల సమావేశమును జయప్రదముగా జరిపిన గౌరవము శ్రీమతి ముక్తాబాయిగారికిని, శ్రీమతి రమాబాయిగారికిని, శ్రీమతి చంద్రకోబాయి కావళే గారికిని కృతజ్ఞతకు పాత్రులు:

ఈసభలు సమావేశపరచుటకు శ్రీయుత రామచంద్రరావు హైకోర్టువకీలు (సనాతన ధర్మసంఘముయొక్క జాయంటు సెక్రెటరీ) గారు ప్రశంసార్హులు:

బలవంతపు వ్యభిచారము

కొన్నిరోజులక్రిందట హైదరాబాదు అడిషనల్ మేజిస్ట్రేటు అగు నవాబ్ సర్దార్‌జంగ్ బహద్దర్‌గారు బలాత్కారపు వ్యభిచారమునుగూర్చి ఒక మొకద్దమాలో విచారణ చేసిరి. సయ్యద్ తురాబ్ అను ౧౫ వీండ్ల యువకుడు ఖదీముబేగం అను ఆరేండ్లపిల్లతో బలాత్కారముగా సంభోగించెను. ఆపిల్ల గౌస్ మొహియుద్దీన్ అంగడికి వెళ్లుట చూచి బొమ్మలతో ఆడుకొనుటకుగాను అతడు అపిల్లను వచ్చరమెంట్లు నిచ్చెదనని తన గోడౌనములోనికి పిలిచి పిలను బాధించెను. పిల అరచుచుండగా గౌస్ మొహియుద్దీన్ వచ్చి నేరస్థుని పట్టుకొనెను. నేరస్థుడు తన నేరము నంగీకరించుకుండలేదు. మరల విచారణకు వాయిదా వేయబడినది.

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ మాఘ శు॥ ౧౦

గురువారము

మహారాజాబహదరుగారి సూచన

—:(o):—

౧౭ ఇస్ఫందార్ నాడు సాయంకాలము పబ్లిక్ గార్డెన్సులో హైదరాబాదు తోటసనులు, కోళ్లు మొదలగు వాని పెంపకము—అనువీటి ప్రదర్శనోత్సవమందు నవాబ్ రాయన్ జంగ్ బహద్దర్ గారి స్వాగతపత్రమునకు ప్రత్యుత్తరమిచ్చుచు మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహదర్ గారు ప్రభుత్వమునందలి వివిధములగు అభివృద్ధిశాఖలు తమ దృష్టిని గ్రామములవైపు మరలించవలసిన అవసరము ఇప్పుడు అత్యవసరముగానున్నదని చెప్పిరి. మహారాజాబహద్దర్ గారి ఉపన్యాసమంతయు గ్రామోద్ధరణమును గూర్చిన హెచ్చరికయేయని చెప్పవచ్చును.

ప్రభుత్వమువారికి ముఖ్యమైన ఆదాయసాధనము పల్లెటూళ్లే. కాబట్టి వాటివిషయమై శ్రద్ధవహించి గ్రామవాసుల ఆర్థికస్థితిని సరిగాచూచుట ప్రభుత్వమువారి ముఖ్యధర్మము. ఆవుకు చక్కగా మేతను వేసినగదా మనకది చక్కగా పాలీయగల్గును?

గ్రామస్థులలో ప్రధానజీవనము వ్యవసాయము. వ్యవసాయవృత్తి ప్రస్తుత పరిస్థితులలో లాభప్రదముగాలేదు. వర్షములు సకాలమునకు తగినంత కురియకుండుట అకాలములో విపరీతముగా కురిసి ఒక్కొక్కప్పుడు బాధించుటయు పరిపాటియైనది. ఇట్లింకను అనేకకారణములచే భూములకంతో వ్యవసాయకులకు తగినంత ఫలితము రాకుండవచ్చును. దానినంతయు వ్యవసాయశాఖవారు విచారించి ప్రతిబంధములవలన కలుగు నష్టములను తమశక్తి కొలది తగ్గించుటకు యత్నించవలసియున్నది.

సాధారణముగా ఒకని భూమియంతయు ఒక్కచోటనుండక నాల్గుచోట్ల చీలికలుగా నుండుటవలన కల్గునష్టమును సహకారాభివృద్ధివలన తొలగింపవచ్చును. పరిశ్రమల శాఖవారు వ్యవసాయకులకు వ్యవసాయకృత్యములు లేనిసమయములలో లాభదాయకములుగానుండగల గృహపరిశ్రమలను వ్యాప్తి చేయవలసి యున్నది.

ఈ మూడు శాఖలవారును కలిసి ఆలోచించి గ్రామోద్ధరణమునకు ప్రస్తుతపరిస్థితుల ననుసరించి ముఖ్యమగు స్కీము నొకదానిని తయారుచేసి ఏకనుత్య భావముతో అమలు పరచిన మొదట ఒక్కొక్కశాఖవారును ఎవరికివారు ప్రత్యేకముగా పనిచేయుటవలన కలుగులాభముకంటె ఎక్కువలాభముకలుగగలదు. మహారాజా బహదర్‌గారి సూచన అరణ్యరోదన మాత్రముగా పోకుండ నుండుగాక!

రంజాను పండుగలు

—

మ. ఘ. వ. ప్రభువుగారి భక్తి

—

రంజాన్ నెలలో కడపటి శుక్రవారమునాడు హైదరాబాదు నగరమందలి మక్కా మసీదు నందు నమాజు ౧౦ వేల మందికిపైగ ఇంకను ౬ వేలమంది మసీదు కోట బాలోపల నమాజు చేసిరి. మ. ఘ. వ. నిజాము ప్రభువుగారు ౧౧ గం ౫౦ ని లకు సాహెబ్జాదా నవాబు ఆజంజా బహదర్ గారు మసీదునకు వచ్చిరి. ౧౨ గం ౨౫ ని.లకు మ. ఘ. వ. నిజాము ప్రభువుగారు వచ్చిరి. ఖాజీ ఇబ్రహీంరషీదుగారు ప్రార్థన బోధించిరి. ప్రార్థన తర్వాత ప్రభువుగారును యువరాజుగారును వెళ్లిపోయెను.

రంజాన్ నెలప్రభుత్వమువారి తరఫున సేవలు చేసినవారి క్రింది ఉద్యోగులకు బహుమానము లీయబడినవి:—గుల్బర్గా సుబేదారు ఆజీజుద్దీన్ ఆలీఖాన్ గారు; అవ్వల్ తాలూక్దారగు సయ్యద్ గురాబుఅలీ, నవాబు జహీర్ యార్ జంగ్, అహమ్మద్ మొహియుద్దీన్, పోచ. పి యస్., నవాబు మాలికుయార్ జంగు బహదర్, ఆగాషేక్ యావారు అలీఖాన్, ఖాజీ జైనులాబుదీన్; డివిజనల్ ఆఫీసరులగు రహీముద్దీన్ ఖాన్, మీర్జా మహమ్మద్ మెహిదీ, ఆగాషేక్ అలీరజా, అహమద్ సయ్యద్, మీర్ ఫత్తూ అలీఖాన్, సయ్యద్ కలీముల్లా మోక్క అలీ అలీఖాన్, శహబుద్దీన్ ఖాన్, అమీరలీఖాన్ గారలు; సహాయ తాలూక్దారగు వలియుల్లా హుసేని, నాసిరుఖాన్, హసనుద్దీన్ ఖాన్ కరీముద్దీన్ ఖాన్ గార్లు; తహశీల్దారగు సయ్యదు అబీబ్ హసన్, సయ్యద్ మహమ్మద్ ముకర్రం, సయ్యద్ ఖాదర్ అలీఖాన్ గారలు.

౧౫ ఇస్ఫందార్ బుధవారమునాడు నేలకొలది మసజిదులు దీపాలతో అలంకరింపబడి మారుమ్రోగు చుండగ ఈద్గా మసీదుకు పోయిరి. సాహెబ్జాదా నవాబ్ ఆజం జా బహదరుగారు సుమారు ౯ గం. ౪౫ నిమిషముల ప్రాంతమున వచ్చిరి. తర్వాత మ. ఘ. వ. నిజాంగారు వచ్చిరి మొత్తము ౩౦ వేల మంది వచ్చియుండిరి. నమాజు ౧౦ గం ౩౫ ని లకు ముగిసిపోయెను. ప్రభువుగారును యువరాజుగారును అంతట వెళ్లిపోగా తక్కినవారు ఒకరినొకరు పలుకరించుకొని ౧౧౻ గంటలకు వెళ్లిపోయిరి. రాకపోకలకేలాటి ఇబ్బందిలేకుండా మంచి పోలీసు ఏర్పాట్లుచేయబడెను.

—

యం. సి. సి. జట్టురాక

—

జార్డయిను, బార్నెటు, కార్కుతప్ప యం. సి. సి. జట్టులోని తక్కినవారందరును నాగపూరు యక్స్ప్రెసులో జనవరి ౨౭ వ తేది ఉదయము ౯ గం ౩౫ ని లకు సికింద్రాబాదులో దిగిరి. మేజర్ సి. కే. నాయుడు, సి యస్ నాయుడు, ముస్తాక్ అలీగారలుకూడ అదేబండిలో వచ్చిరి నవాబ్ మొయినుద్దౌలా గారి పక్షమున కర్నల్ అలీరజాగారును ఆనరబిల్ రెసిడెంటుగారి సొంతకార్యదర్శిగారును పి. యఫ్. దురస్తగారును నాదిర్షా చెనాయ్‌గారును ఆహ్వానసంఘములోని యితరసభ్యులును ఆహ్వానసంఘ కార్యదర్శియగు యస్. యం. హాడీగారును యం. సి. సి. జట్టుసభ్యులకు స్వాగతమిచ్చుటకు ప్లాటుఫారమువద్దకు వచ్చియుండిరి.

అంతకు పెందలకడనే బండివచ్చి యుండినను జనులనేకులు స్టేషనుకు చూడవచ్చిరి. జార్డైను, క్లార్కు, బార్నెట్—వీరు బుధవారము రాగలరట. జాక్ హాబ్సుగారు సోమవారమునాడే వచ్చిరి. అమరనాథ్, నొవమలి, అమర్‌సింగ్ నాజిరీగార్లును ఇతరులును ముందుగానే వచ్చిరి.

యం. సి. సి. జట్టువారు మంగళవారమునాడు నవాబు మొయినుద్దౌలా బహదర్ గారితో మధ్యాహ్నము విందునుడి చేసిరి. రాత్రి బషీరుబాగులో నవాబు సాహెబుగారిచ్చినవిందు గ్రహించిరి. బుధవారము హైదరాబాదులో కలిసెన్సులో విందు సికింద్రాబాదు యునైటెడ్ సర్వీస్ క్లబ్ డాన్సు ప్రోగ్రాము కలదు. ఆఖరురోజు మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహదర్ గారు గౌరవింతురు. జనవరి ౨౯ వ తేదినాడు ఉదయము ౯ గంటలకు వారు సికింద్రాబాదునుండి బొంబాయికిపోవుదురు.

ఆట

యం. సి. సి. జట్టువారు మొయినుద్దౌలా జట్టుతో ౩ రోజుల పోటీని ఉదయము ప్రారంభించిరి మొయినుద్దౌలా జట్టుతో గూడ సి. కే. నాయుడు అమరనాథ్ అమర్‌సింగ్, నాజిరలీ సి. యస్. నాయుడు, ముస్తాక్ అలీగార్లును ఇతరులును చేరియుండిరి. మొదట యం. సి. సి. బ్యాటుచేసి ౧౧౭ చేసిరి. అమరసింగు తన ఎదుర్కొను నాలు వికెట్లను ముస్తాకలీ ౧౫ పరుగులకు ౫ వికెట్లను తీసికొనిరి. యం. సి. సి. వారితక్కువ లెక్కలో ఇది రెండవది. మొదట బెనారసులోది, అది ౧౧౧ కే అవుటు అయినపుడు ఇక్కడిటీము ఇంకా హీనముగా నుండెను. అయినను మరికొంతసేపై నవిమ్మట నాజరాలీ అమరసింగులు మొయినుద్దౌలా టీమును అనుకూలస్థితికి దెచ్చిరి. నాజిరాలీ ౯౫ నిమిషములలో ౭౪ పరుగులు చేసెను. అమరసింగు ౭౫ నిమిషములలో ౫౮ పరుగులుచేసిరి. ఆట ఆఖరున ఇక్కడి పక్షమునకు ౧౭౭ చేకూరెను. హాడీ, భరతచందులు, క్రమముగా ౧౫ నున్న ౭ నున్న బ్యాటుచేసిరి.

—

మ. ఘ. వ. ప్రభువుగారి నిరాడంబర జీవనము

—

జనవరి ౧౭ వ తేది లాహోరు వై. యం. సి. ఏ. హాలులో హైదరాబాదులో ముసల్మానుమత ప్రచారమునకగు ఆల్లామా ఖ్వాజా పి. ఆర్. సయ్యదగారు హైదరాబాదు అభివృద్ధిని గూర్చి యుక్తిజ్ఞ దీపమహాయుతో సదృష్టాంతముగా ఉపన్యసించిరి, మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు ఇండియాలోని సంస్థానాధిపతులందరిలోను ఎక్కువ ధనవంతులయ్యు వారందరికంటె చాలా సాధారణముగ జీవనము గడుపువారని మరియు నిరాడంబరులనియు మౌల్విగారు ప్రశంసించిరి,

—

కీ. శే. రాణి ఇంద్రిరకరణ్

హైదరాబాదు స్త్రీసంఘమువారు తమ మొన్నటి సమావేశమై రాణి ఇంద్రిరకరణ్ గారి మరణము విషయమున దుఃఖమును దెల్పుచు తీర్మానము చేసిరి. మాధుర్ స్త్రీసంఘమువారును సభచేసి ఆదేవిధముగ తీర్మానించిరి.

—

నల్లమందు దెబ్బ

సయ్యద్ జయదర్ హుసేన్ గారి ౧౫ నెలల శిశువు (పేరు మలగిర్) పోయిన ఆదివారము మధ్యాహ్నము స్పృహతప్పిన స్థితిలో సికింద్రాబాదు కె. ఇ. యం. ఆసుపత్రికి కొనిరాబడెను శిశువు పొరపాటున నల్లమందుమింగి ఆస్థితికి వచ్చినట్లున్నది

—

౨౦ అడుగుల ఎత్తునుండి పడుట

పత్తయ్యాదను డేలారి ఇస్లామియా హైస్కూలుకు చేరిన నొక భవనము నందుములో పనిచేయుచున్నప్పుడు పట్టుతప్పి ౨౦ అడుగుల ఎత్తునుండి క్రిందపడెను. వెంటనే అతనిని కె. ఇ. యం. ఆసుపత్రిలో చేర్చిరిగాని అతడు జనవరి ౧౫ వ తేది చనిపోయెను.

—

ఉస్మానియా పట్టప్రదానోత్సవము

—

ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవముల సందర్భమున మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమందు రాజకీయమంత్రివర్యులగు నవాబ్ మెహిదీయార్ జంగ్ బహదర్ గారు ఉపన్యసించెదరని తెలియుచున్నది.

—

రాకపోకలు

సిటీ ఇంప్రూవ్‌మెంటు బోర్డుమూలమునుండి యిరువురు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను కమీషనరున్న ఆగు మెహబూబ్ ఖబల్ గారు జనవరి ౧౫ మధ్యాహ్నము కలకత్తాకు వెళ్లిపోయిరి.

నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదర్ చీఫ్ ఇంజనీరుగారును డాక్టరు యస్. హాడీగారును పోయిన గురువారము ఇంటికి తిరిగివచ్చినారు. డాక్టరు జమాల్ జహాంగీరు నవాబ్ సాలార్‌జంగ్ బహదరుగారితో కూడ యూరప్‌కుపోయిరి. వారిస్థానమున డాక్టర్ హాసన్‌గారు పనిచేయుచున్నారు

శ్రీ త్యాగరాజ మహోత్సవము

౧౯౩౮ జనవరి ౨౭ వ తేదిశుక్రవారమునుండి ౧౯౩౮ ఫిబ్రవరి ౨ వ తేదీ బుధవారమువరకు హైదరాబాదు వైశ్యసేవాసదనము నందు శ్రీ త్యాగరాజ స్వామివారి ఉత్సవము హైదరాబాదు శ్రీ త్యాగరాజ మహోత్సవ సంఘము వారిచే జరిపెదరు. కార్యక్రమము క్రింద తెలుపబడుచున్నది —

శుక్రవారము ౨౮ జనవరి ౧౯౩౮

సాయంకాలము ౬ గం. మొదలు ౬½ గం. వరకు ప్రార్థన. ౬½ మొదలు ౭½ గం॥ వరకు బ్రహ్మశ్రీ శతావధాని వేలూరి శివరామ శాస్త్రిగారు త్యాగరాజస్వామిగూర్చి ఉపన్యసించుదురు, తర్వాత ౭½ గం. మొదలుకొని ౯ గం. ల వరకు భజన. ౯ గం. లు మొదలుకొని ౧౨ గంటలవరకు శ్రీ చట్టి నారాయణదాసు గారి శిష్యుడగు వీ నారాయణదాసు గారి సీతాకల్యాణం హరికథ

శనివారం ౨౯ జనవరి ౩౮.

సాయంకాలము ౬ గం. మొదలు ౯ గం. ల వరకు శ్రీ రాజగోపాలయ్యరు (ఎట్టియాపురం సంస్థాన విద్వాంసు) గారి పాటకచేరి అందులో వి. కె. సుందరం (బెంగళూరు) గారు ఫిడేలు, పుదుక్కోట దక్షిణామూర్తిగారు మృదంగము వాయించెదరు. ౯ గం. ల నుండి ౧౨ గం. ల వరకు మిస్. మాణిక్యాబాయి, మిస్. శారదాబాయి, గాత్రమున్ను అహమద్ బక్ష్ సారంగి వాద్యమున్ను గోవిందప్ప ఫిడేలున్ను పాపయ్య తబలాను—ఈవిధముగా పాటకచేరి,

ఆదివారము ౩౦ జనవరి ౧౯౩౮ సాయంకాలము ౬ గం. మొ ౯ గం. ల వరకు మహులాల్ నాగేశ్వరశాస్త్రిగారి పాట, గుంటూరు వి. వీరరాఘవయ్యగారు ఫిడేలు. మార్గంగి శిరోమణి ఆళ్వార్‌భాటి రామమూర్తి గారు మృదంగము—ఇటు పాటకచేరి. ౯ గంటలనుండి ౧౨ గం. లవరకు ప్రొఫెసర్ ఆర్. డి పండితారాయు వారి బరాయపాస్ట్రీయు కాలక్షేపము చేయుదురు.

సోమవారము ౩౧ జనవరి ౧౯౩౮ సాయంకాలము ౬ నుండి ౯ వరకు సిరమనాపల్లి యస్. రాజగోపాలయ్యర్ గారిపాట బెంగుళూరు వి. కె. సుందరంగారి ఫిడేలు, మార్దంగిక శిరోమణి ఆళ్వార్‌భాటి రామమూర్తి గారి మృదంగము. పుదుక్కోట దక్షిణామూర్తి గారి కంజీరము.

మంగళవారము ౧ ఫిబ్రవరి ౧౯౩౮

సాయంకాలము ౬ గం. నుండి ౯ గం. లవరకు వెంకటరామయ్యర్ గారిపాట, గుంటూరు వి. వి. వీరరాఘవయ్యగారి ఫిడేలు. గుంటూరు టి. జగన్నాథంగారి మృదంగము.

బుధవారం ౨ ఫిబ్రవరి ౧౯౩౮

సాయంకాలము ౬ నుండి ౯ గం. లవరకు కే. యస్ కేశవమూర్తి (మైసూరు దర్బారులో నుండు వైణిక ప్రవీణ బక్షి సుబ్బన్నగారి శిష్యుడు) గారి వీణకచ్చేరియు వారిపాట మొక్కయు పిదప కాలక్షేపము ౯ నుండి ౧౨ వరకు వీ. నారాయణదాసు గారి అంబరీషచరిత్ర హరికథ.

గురువారం ౩ ఫిబ్రవరి ౧౯౩౮

సాయంకాలము ౬ గం. మొదలు ౯ గం. వరకు మిస్. వెంకట లక్ష్మీబాయి, మిస్. సుందరాబాయి, (అక్కచెల్లెండ్రు) గారల పాట. వీ. సుబ్బన్నగారి ఫిడేలు, టి. జగన్నాథం (గుంటూరు) గారి మృదంగము.

శుక్రవారము ౪ ఫిబ్రవరి ౧౯౩౮.

మధ్యాహ్నము ౧౨ గం. లు మొదలు సాయంకాలము ౪ గం. ల వరకు బీదలకు అన్నదానము

ఉపసంహారము, మంగళము

తోటపనులు కోళ్ల ప్రదర్శనము

౧౭ ఇస్ఫందార్ నాడు సాయంకాలము మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహాదర్ గారు హైదరాబాదు తోటపనులు, కోళ్లపెంపకము ప్రదర్శనము పబ్లిక్ గార్డనులో ప్రారంభించిరి. నవాబు రాయస్ జంగు బహాదర్‌గారు మహారాజా బహాదర్ గారికి స్వాగతపత్రము సమర్పించిరి. మహారాజా బహాదర్ గారు దానికి తగినజవాబిచ్చి ప్రదర్శనము ప్రారంభించుటకు అనుమతినిచ్చిరి. (మహారాజాగారి ఉపన్యాసము గతసంచికలో ప్రచురింపబడినది.)

మహారాజావారు పెద్దలు విభిన్నశాలలను జూచి చాలా సంతోషించిరి. తర్వాత నవాబ్ రాయస్‌జంగ్ బహాదర్ గారును సంప్రదాయ పద్ధతులను "ఎట్ హోము" ననుభవించిరి.

నవాబ్ సర్ అక్బర్ హైదర్ నవాజ్‌జంగ్ బహాదర్, నవాబ్ ఆఖీల్‌జంగ్ బహాదర్. నవాబ్ సిద్దిఖి యార్‌జంగ్ బహాదర్, టి జె. టాస్కర్ దొరగారు వారికుటుంబము. కల్నల్ జె. ట్రెంచ్ వాకర్, ఖాన్‌ఫజల్ మహమ్మద్‌ఖాన్ గారు, హోసన్ అలీఖాన్ గారు, నవ్వాబ్ మహమ్మద్ మెహదీదౌలా మహమ్మద్ హసన్ యార్‌జంగ్ బహాదర్ గారు, నవాబ్ సౌకత్‌జంగ్ బహాదర్ గారు, రాజాబహద్దర్ వెంకటరామారెడ్డిగారు, నవాబ్ కమాల్ యార్‌జంగ్ గారు, జమాలుద్దీన్ గారు, ... నవాబ్ అక్బర్ యార్‌జంగ్ గారు, రాజా భవానిపరు గిరిరాజపూరు(?)గారు, నవాబ్ అహ్మద్ యార్‌జంగుగారు మొదలగువచ్చినవారిలో ముఖ్యులు.

మరల భూమికంపించుట

భూకంపమున నష్టపడినవారి సహాయార్థమై వైస్రాయి విన్నపము

జనవరి ౧౯ వ తేదిరాత్రి మరల కొచ్చిను పాట్నా ముజఫర్‌పూరులలో భూమికంపించినట్లు తెలిసినది కాని ప్రాణ నష్టమును గురించి ఏమియు తెలియదు. ముంగేరు లో కొన్ని కాపు ఇండ్లు కూలుసని తెలియుచున్నది

యాత్రకులు సురక్షితముగా నున్నారు. చనిపోయినవారి సంఖ్య తెలియుటలేదు.

సంయుక్త రాష్ట్రములలో మొత్తము చనిపోయినవారి సంఖ్య ౫ మందియని తెలియుచున్నది.

బీహారు రాష్ట్రమునందు ౨౫౦౦ మంది ఇంకనుమిగిలిన గాయపడి యుందురని స్థానిక ప్రభుత్వమువారు తలచుచున్నారు.

ఈ భూకంపమునందు నష్టపడినవారి సహాయార్థముగా వైస్రాయిగారు భూకంపనష్ట నిధియను ఒక నిధిని ప్రారంభించెను. ఇట్టి విపత్సమయమున నష్టపడినవారికి సాయముచేయవలయునని దేశీయులనందరిని కోరుచు. వైస్రాయిగారొక విన్నపమును ప్రకటించిరి. వైస్రాయి దంపతులు ఈనిధికి రూ ౫,౦౦౦ లను విరాళమొసగిరి. ఈనిధికింకను జార్జిసార్వభౌముడు ౧౦౦౦ పౌనులును, రాణిగారు ౫౦౦ పౌనులును విరాళమొసగిరి.

భూకంపమునందు నష్టపడినవారికి శరీర, ఆర్థిక సహాయమును వందనలేకుండ చేయుటకు జవహర్లాల్ నెహ్రూగారు కాంగ్రెసువారలను హెచ్చరించిరి. అదియుగాక అనాథులైన బిడ్డలవిషయమై, ప్రతిస్త్రీయు ఆధునపక్షము ఇద్దరుబిడ్డలనైనను పోషించవలయునని నెహ్రూగారు తెలిపిరి.

ఈసమయమున నష్టపడినవారికి సాయముచేయుటకై కలకత్తా మేయరుధనమును వసూలుచేయ నిశ్చయించెను. జర్మన్ కౌన్సలు రూ ౨౦౦, స్టేట్స్‌మను పత్రికాసంపాదకుడు రూ ౬౦౦ లను అర్పించిరి.

మరియు అంతర్జాతీయ సహాయసంఘమువారు ౧౦౦౦ పౌనులను సహాయార్థము ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీవారికి పంపిరి.

బీహారులో నష్టపడినవారి కొరకై కొన్నిచోట్ల వృద్ధిపడులవారు ౨౫౦౦ వాలంటీరులను పంపిరి.

భూకంపఫలితముగా ఒక వత్సరములోపుగా శిక్షననుభవింపవలసిన ఖైదీలలో ప్రకటించబడిన విజయవారిని జనవరి ౧౯ వ తేది మధ్యాహ్నము ౧౨-౩౦ గం. లకు విడుదలచేసినట్లు తెలియుచున్నది.

పండిత మదనమోహన మాలవ్యాగారు సహాయార్థము ద్రవ్యము సమకూర్చవలెనని అఖిలభారత ప్రయాగసేవాసమితికి తెలిపిరి. మాలవ్యాగారు నిధి నేర్పాటు చేయుచున్నారు. ఇంతవరకు సేవాసమితివారు రూ ౫,౦౦,౦౦౦ ఆహ్వానము గానిచ్చిరి.

హిందూదేశ-జపాను ఒడంబడిక

ఢిల్లీవర్తకసంఘపు అయిష్టము

హిందూదేశము జపానుతో గావించుకొన్న ప్రతిష్ఠ ఒడంబడికనుగూర్చి ఢిల్లీ వర్తకసంఘము తన అయిష్టమును ప్రకటించెను. ఈఒడంబడిక కేవలము ప్రత్తి పండించువారికి లాభకరమే గాని. బట్టలు నేయువారికి, బట్టలవర్తకులకు లాభముండదనియు, కొన్ని దయేర్పాటులు వస్తువుల కనవసరమైన కష్టములనిచ్చునవియు, జపానువారుపంపు రంగులనేయుటలో చెడిపోయినసరకు లెక్కచేయరాదనియు, వన్ని సరకులమీదయుండు దేశుంకము లవలన కొనుబడిదారులు నష్టపడుదురనియు సంఘము తెలిపెను.

సంయుక్త రాష్ట్రముల వర్తక సంఘమువారుకూడ ఈఒడంబడిక మంచిదికాదనిరి. కొని ప్రస్తుతస్థితిలో ఇదిచాలునిరి. ఇంతకుముందు మితిలేని జపానుబట్టలు దిగుమతికిప్పుడు మితమేర్పడినదనియు. జపానువారితో ఇండియా ప్రత్తిని కొనుటచే ఇచ్చటి ప్రత్తి ధరలు పెరిగి రైతులు బాగుపడుదురనియు. వాని నేతపెట్టు చిన్నతరహా మిల్లులకు నష్టముండదనియు, అదిమిల్లు యజమానులకు లాభకరమనియు వైశ్యసంఘమువారు తెలిపిరి.

అనేక విశ్వ విద్యాలయములందలి ఆర్థికపండితులగు బి. సుబ్బన్నగారు ఈ ఒడంబడిక వలన జపానుకన్నను మనమే ఎక్కువ లాభము పొందెదమనియు ఈ స్నేహముచే పరస్పరము సుంకము తగ్గింపు కొరకు [illegible] తెలిపిరి

శ్రీ [illegible] ఒడంబడికలో కొన్ని చిన్న చిన్న [illegible] ఉన్నను [illegible] భిన్నముగా నేనైన [illegible] గ [illegible] అంతర్జాతీయ విచారణ సభవారియొనాట [illegible] కొరకలముగ [illegible] అనవసరమనియు హిం [illegible] ప్రభుత్వముగాని జపాను ప్రభుత్వముగాని తమయిష్ట [illegible] అంతర్జాతీయ విచారణ సభవారియొ [illegible] పరిష్కరించు కొనవచ్చునేగాని తప్పక అట్లా చేయవల [illegible] జపానువారు [illegible] ఒడంబడిక [illegible] వ్రాయుచోగానే ఈ నెల [illegible] సంకేతములు [illegible] ప్రతినిధులు చేయుదురని తెలియుచున్నది.

[illegible] కనుక మా దేశములలో నుండుటకు [illegible] ఈ ఒడంబడికను రద్దుగావించు [illegible] నోటీసిచ్చి రద్దుగావింప కొనవచ్చును.

ఢిల్లీ బట్టల సంఘమునకు గౌరవ కార్యదర్శియగు [illegible] నారాయణ భిన్నాగారు ఈవిధముగ తెలిపిరి. [illegible] బడికవలన జపాను హిందూదేశపు ప్రతినిధులకు [illegible] కోట్ల గజముల గుడ్డను మనదేశమునకు దిగుమతి చేయవచ్చున నియు. విరోధా మహాయుద్ధాకాలమున జపానునుండి హిందూదేశమునకు దిగుమతి యగుచుండిన గుడ్డలు సరాసరి [illegible] కోట్ల గజములేయనియు ఒడంబడికలో తునకల ప్రస్తావన లేక పోవుటచే జపానువారు దానాపాకెక్కువగా తునకలను దిగుమతి చేయవచ్చుననియు వారు తెలిపిరి ఇంతేగాక పూర్వ [illegible] జపాను గుడ్డలమీద నూటికి [illegible] వంతున సుంకముండునప్పుడు మనమిల్లులవారు జపానుధాటి [illegible] కొగలేక నూటికి [illegible] సుంకములు హెచ్చించిరనియు, ఇపుడు మరల సుంకములను నూటికి [illegible] తగ్గించుటచే మనమిల్లులవారి స్థితి [illegible] యనియు, ఇప్పుడు కృత్రిమపట్టు మిశ్రమ పట్టుగుడ్డలను ధరలు తగ్గియున్నందున జపానువారు అపట్టుపరిశ్రమ నెవృద్ధిచేసి అపట్టుగుడ్డలనే వామూలాపు సరగ దిగుమతిజేసి నూలుబట్టల [illegible] పోటీచేయుకొన వచ్చుననియు, ఇదినవారికి నష్టమనియు నారాయణ భిన్నాగారు తెలిపిరి.

గంగానదిలో నీరింకిపోవుట

ఇసుకలోనుండి బుసకొట్టినట్టి ధ్వని బయలుదేరుట

భూకంపమునాటి దృశ్యము

"పాట్నాలో భూకంపము కలిగినప్పుడు గంగానదిలోని నీరు ఆశ్చర్యకరముగా [illegible] పాటు కాలములో నింకిపోయి యిసుక బయలేర్పడినది దానిలోనుండి బుస్సుమను ధ్వనియును సము ద్రఘోషమువంటి రొదయును బయలుదేరెను. అప్పుడీనదిలో [illegible] స్టీమరును చాల పడవలును మెట్టపట్టినవి [illegible] నిముషములు మాత్రమే ఈ వింతి దృశ్యము గోచరించెను. పిమ్మట యిసుక మీటలు [illegible] నిలువ [illegible] నీరు గొప్పధ్వనితో పైకిలేచెను. తరువాత ఎప్పటివలెనే నదిలో నీరు ప్రవహింపసాగెను. ప్రజలు దీనినిజూచి భయభ్రాంతులై ప్రళయము మాసన్నమైనదేమో యని తలచి ప్రార్థనలొనరించిరి. పడవలక్రింద నున్నవారు ఉయ్యాలలలో నున్నవారివలె నూగులాడసాగిరి. స్నానము చేయుచున్నవారు నీరు యింకుచున్న నదివల న మోకాలులంతటి యిసుకలో కూరుకొని పోయిరి." అని స్వయముగ చూచినవారొకరు పయనీరుపత్రికకు వ్రాసెను.

బరారునుగూర్చి మధ్యరాష్ట్రపు గవర్నరు

మధ్యరాష్ట్ర [illegible] జనవరి [illegible] సభా [illegible] నవారు ప్రారంభించినప్పుడు మధ్యరాష్ట్రపుగవర్నరు సర్ హైడ్ గొవాన్ [illegible] బరారుసమస్య [illegible] అవిభక్తముగ [illegible] తెలిపినానిరంత తనకెక్కువ తెలియదని చెప్పెను. [illegible] వచ్చునప్పుడు [illegible] మధ్యరాష్ట్రముయొక్కయు నాయకులు [illegible] పరిష్కారము చేసికొనుట మంచిదని చెప్పిరి.

వివిధవార్తలు

కరీంభాయ్ కంపెనీ అంతము

బొంబాయి హైకోర్టు ఆజ్ఞ

మెసర్సు ఇబ్రహీం కరీంభాయ్ అండు సన్సు లిమిటెడు వారు ఇండియాలో [illegible] ప్రత్తియంత్రాలయముల మేనేజింగు ఏజంటులుగానుండి ఈమధ్య దివాలా యనిపించిన సంగతి అందరికిని తెలిసినదే ఇందులకు మాల్యామిల్సు పక్షమున ఒకరు బొంబాయి హైకోర్టులో దాఖలుచేసికొన్న మొఖద్దమై హైకోర్టు జడ్జియగు జస్టిస్ వాడియాగారు జనవరి [illegible] తేదీ తీర్పుచెప్పుచు కరీంభాయి కంపెనీని [illegible] గా [illegible] లేకున్నను [illegible] ఆజ్ఞనిచ్చినారు.

ఇదేవిధముగా కరీంభాయి కంపెనీలవారి మేనేజింగు ఏజన్సీలో నుండిన పెర్లమిల్సును, ఇబ్రహీంభాయి పబానిమిల్సునుగూడ ఎత్తివేయుటకు వాడియాగారు ఉత్తరువిచ్చినారు. అమిల్లుకంపెనీలకు అప్పులిచ్చిన ప్రావిడెంటు యిన్వెస్టుమెంటు కంపెనీ [illegible] హైకోర్టులో మొఖద్దమ పెట్టుకొన్నమీదట ఈవుత్తరువైనది,

ఇదేవిధముగ [illegible] మిల్సు కంపెనీనిగూడ ఎత్తివేయవలసినదని జనవరి [illegible] తేది హైకోర్టువారి ఉత్తరువైనది.

ఇప్పుడు ఈమిల్లు కంపెనీలయొక్కయు కరీంభాయి కంపెనీలయొక్కయు ఆస్తుల నన్నిటిని వశపరచుకొని బాకీదార్ల బాకీలను సాధ్యమైనంతవరకు తీర్చివేయుటకై కోర్టువారు లిక్విడేటర్లను నియమించినారు.

బాబు రాజేంద్రప్రసాదుగారి విడుదల

బీహారు కాంగ్రెసు నాయకుడైన బాబు రాజేంద్రప్రసాదుగారు 1933 జనవరిలో 15 నెలల కఠినశిక్ష విధింపబడి

[illegible] దేశభక్తులు [illegible] మాడ్లుబడిరి [illegible] చేసిరి

కృపాలినీగారి అరెస్టు

ఆచార్య కృపాలినీగారు కొన్నాళ్లక్రిందట [illegible] వెళ్లగా వారికి రెండునెలలవరకు సభలకు వెళ్లకుండుటకు, ఉపన్యాసముల నివ్వకుండుటకును నోటీసివ్వబడెను. కాని [illegible] దానికి విరుద్ధముగా [illegible] తేదిన బహిరంగసభకు వెళ్లినందున అరెస్టు చేయబడిరి

సంస్కృతజ్ఞానమునకై జర్మనీయత్నము

జర్మనీ సంస్కృతజ్ఞానము సంపాదించుటకై ఎం అభిమానము [illegible] క్రింది [illegible] తెలియగలదు. పండిత కాశీ కృష్ణమాచార్యులవారు రచించినసంస్కృత ప్రథమశిక్ష మొదలగు గ్రంథములను జర్మనుభాషలోనికి తర్జుమా చేసికొనుటకై అనుమతి కోరుచునట్టి జాబుఒకటి జర్మనీనుండి ఆచార్యులవారికి వచ్చినది. జర్మనీలో పాఠశాలలలోను కళాశాలలలోను సంస్కృత విషయమున పాఠ్యములను నిర్ణయింపవలసినదిగ ఆచార్యులవారు ప్రార్థింపబడినారు.

బరారు అఖిలపక్ష మహాసభ

బరారురాష్ట్రముయొక్క భవిష్యత్తు విషయమునుగూర్చి ఆలోచించి తీర్మానము చేయుటకు బరారునాయకులు అఖిల పక్ష మహాసభ నొకదానిని జరుపదలచిరి. ఇది జనవరి [illegible] తేది జరుగవలసియున్నది. అయితే యిప్పుడు కొన్ని పక్షముల లో సభ్యులు లోకనాయక అణెగారు జైలునుండి వదలబడునంతవరకు మహాసభను ఆపియుంచవలసినదనియు, వారు సభకు వచ్చుటవలన చాలా లాభము కలదనియు అభిప్రాయములను యిచ్చినారు.

సంస్థానవార్తలు

ఆల్వారు మహారాజుగారియత్నము

ఆల్వారు మహారాజుగారు ఈజనవరి ౨౬వ తేదియు ౨౭వ తేదులలో జరుగు నరేంద్రమండలి స్థాయిసంఘసభకు హాజరయ్యెదరనియు అప్పుడు వైస్రాయిగారి దర్శనముచేసి తాము సంస్థానము వెలుపల నుండవలసిన రెండేండ్ల గడువులోపలనే సంస్థానములో చేరుకొను విషయమై ప్రార్థించెదరనియు ఒక వదంతిగలదని జనవరి ౧౮వ తేదిగల శ్రీ స్టేట్స్ మన్ పత్రికయొక్కటి తెల్పుచున్నది

జవోరా సంస్థానములో ఉర్దూ రాజభాష. అగుట

జవోరామధ్య ఇండియాలో ముసల్మాను సంస్థానము ఇక్కడ చాలాకాలమునుండి హిందీ రాజభాషగా నుండెను కాని యిపుడు ఆసంస్థాన ప్రభువు ఉర్దూను రాజభాషగా నయుటకు పట్టుబడినట్లున్నది జరిదాను కూడ ఉర్దూలో ప్రకటింపజేయుచున్నారు ఈమధ్యనే మధ్య యిండియా సంస్థాన ప్రజా మహాసభవారు సమావేశమై నవాబ్‌సాహెబ్ గారికి ప్రజల కష్టమును తెల్పుకొనుటకు నిశ్చయించినారు ప్రజలకు ఎక్కువమందికి ఉర్దూ వ్రాయను గాని చదువను గాని రాదట

వైస్రాయిగారికి మరల 'దేవాసు' తంతి

దేవాసు మహారాజుగారు జనవరి ౧౫వ తేది సాయంకాలము వైస్రాయిగారికి మరల ఒక తంతిని పంపినారు తంతిసందేశముయొక్క ప్రతులు లండనులో ఇండియా మంత్రిగారికిని, నరేంద్ర మండలియొక్క చాన్సెలరు గారికినికూడ పంపబడినవి

అర్థోల మహారాజాగారి స్థితి చాల హీనముగా నుండెనట్లును, దేవాస్ మహారాజుగా రిదివరకు పంపిన తంతివార్తలకు ఫలితముగా ఏపరిష్కారము గాని మహారాజాగారి కోరికప్రకారము నడవక పోగా సంస్థానము తనవశమునుండి తప్పింపబడి ఆట్లే యుండుటవలన ౧౯౧౯ సంవత్సరములలో చేర్కొనబడిన మూడు దేవస్థానముల విషయమై సార్వభౌముడు ప్రత్యేకముగా ఆలోచింపవలెననియు ఆతంతివార్తలో తెలుపబడినది

తిరువాన్కూరులో అస్పృశ్యతా నివారణ

తిరువాన్కూరు సంస్థాన ప్రభుత్వమువారు ఇదివరకు ఒకసంఘమును అస్పృశ్య సమస్య సందర్భమున నియమించియుండిరిగదా ఇపుడు ఆసంఘముచేసిన శిఫారసుల ప్రకారము ప్రభుత్వమువారు ఈ జనవరి ౧౮వ తేది ఉత్తరువులు గావించినారు అస్పృశ్యులకు దేవాలయములు, చెరువులు మొదలగు బహిరంగ సౌకర్యములను అందరును ఉపయోగించుకొదగిన వాటిని నిరాకరించుటకు, ఎవరికినిహక్కు లేదని ఆజ్ఞ తెలుపుచున్నది.

రత్లాం సంస్థానములో సంస్కరణములు

ఉచితవిద్య, కొన్నిపన్నుల మాఫీలు

రత్లాం సంస్థాన ప్రభులగు మహారాజా సాహెబ్ శ్రీ సజ్జన్‌సింహాజీ బహాదర్ గారి ౫౦వ జన్మదినోత్సవము జనవరి ౧౩వ తేదిన మహా వైభవముతో జరుపబడెను ఆదానిప్రకారము జరుగవలసిన పనులన్నియు ముగిసిన పిమ్మట ఆకోర్టు హాలులో రంజిత్ విలాస రాజభవనములో దర్బారు జరిగినపుడు దివాన్‌గారు మహారాజాగారి ఆజ్ఞ ననుసరించి సంస్థానప్రజలకొరకు సంస్కరణములను ప్రకటించిరి. అవి సంక్షిప్తముగ క్రిందవివరింపబడుచున్నవి.

ఇకమీదట సంస్థానములో పాఠశాలలకు విద్యార్థులనుండి జీతములు వసూలుచేయుట మానివేయవలెను. ఈవిధముగ ప్రారంభవిద్యయు సెకెండ్రీ విద్యయు ఉచితముగా ఒసంగబడవలెను. రత్లాం పట్టణములో వసూలుచేయు ఇంటిపన్నులను ఇంక వసూలుచేయరాదు. పాఠశాలలలో బాలురచే ఇవ్వబడు జీతములద్వారా వచ్చు రూ ౩౦౦౦ లును ఇండ్లపన్ను లద్వారా వచ్చు రూ ౨౫౦౦౦ లును ఇంకమీదట ప్రభుత్వమువారే రూ ౯౧౨౦౦౦ ల సహాయము తోబాటు చెల్లింపగలరు.

రత్లాం పట్టణపు మునిసిపాలిటీపని ఇంకమీదట పట్టణవాసులెన్నుకొన్న ౯ మంది సభ్యులునుగల్గి సార్ న్యాయాధీశుడు "యక్స్ అఫీషియో చేర్మను"గాగల ఒక పురపాలక సంఘమునకు వశముచేయబడును.

కొందరు జాగీర్దార్లను సంస్థానోద్యోగులును ముందు అప్పుదీసికొని యిప్పుడు బాకీపడియున్న రూ ౩౭౯౦౦౯——౧౫——౭లను పూర్తిగామాఫీచేయుటకు ఆజ్ఞయైనది.

సంస్థాన ప్రజలలో దరిద్రులుగాను నిరాధారులుగాను నుండు ఎవరెవరికి అవసరమో వారికి భోజనపదార్థముల నిచ్చుటకుగాను రూ ౨౦౦౦ల ఖర్చుకు అనుమతియైనది.

దేవాలయములకును, మసీదులకును, క్రైస్తవుల మతాలయములకును మరియు తమతమ ఆదాయవ్యయపు లెక్కలను అప్పుడప్పుడు క్రమముగా ప్రకటించు ధర్మాదాయ సంస్థలకును కావలసిన వస్తువులను దిగుమతిచేయుటకు అనుకూలమగునట్లు సుంకములను మాపేయిచ్చుటకు ఆజ్ఞయైనది,

ఈనెలనుండి సంస్థానోద్యోగములలో ఇంతవరకు నెల ౧కి రు ౮ లును, రు ౯ లును జీతము తీయుచున్న చప్రాసీలకు ఈనెలనుండి నెల ౧కి రు ౯ లును, రు ౧౦ లును యిచ్చుటకు ఆజ్ఞయైనది.

రత్లాం సంస్థానము హిందూదేశములో మధ్యరాష్ట్రములో చేరినది దాని విస్తీర్ణము ౯౦౨ చదరపుమైళ్లు అయినను ఇందులో కొంతభాగము జాగీర్లుగాను ఇతర రూపముగాను పరవశము చేయబడినది కాబట్టి ఇపుడు అవిస్తీర్ణములో నూటిలో ౪౪ పాళ్లుమాత్రమే నేరుగా సంస్థానవశమున నున్నది ఇంతేగాక సుమారు ౨౫౦ చదరపు మైళ్లుగల ౬౦ పల్లెలను రాజపుటానాలో కుశలగర్‌రావు అనుభవించుచు రత్లాందర్బారుకు రూ ౬౦౦౦ల సుంకమును చెల్లించుచున్నాడు

సంస్థానములో జనసంఖ్య ౧౦౭౪౫౫ అందులో నూటికి ౭౨ మంది హిందువులు. ౧౭ మంది ముసల్మానులు ప్రధానభాష మాల్వీ

మొత్తము ఆదాయము రూ ౯౪ లక్షలు ఇందులో ఎక్కువభాగము భూమిశిస్తువలన వచ్చును ఇదికాక అహ్మాబాదు, కర్నోడ్గిరి కూడ గలవు సామంత సాహుకులు దిబాకేరబీ౨౦౦౦లు కప్పము బ్రిటిషు ప్రభుత్వమువారు ఉప్పువిషయమున పన్ను తీసివేసినందుకుగాను రూ ౧౦౦౦౦ లు చెల్లించెదరు

రత్లాంముఖ్యపట్టణము ఇది రైల్వే జంక్షను ఇక్కడ హైస్కూలు ఒకటియు, కొన్ని ప్రైమరీ స్కూళ్లును గలవు ఒక ఆస్పత్రియు కొన్ని వైద్యశాలలును గలవు

సంస్థానము బ్రిటిషు ప్రభుత్వమునకు స్థిర ౪౬౦౦౦ కప్పము కట్టును

సంస్థానములో రత్లాం రాజాశీల ఒకటియు వివాహపిల ఒకటియు——రెండే ఉన్నవి ప్రభువుగారు దివాంగారి సహాయముతో దీనిని పాలించెదరు

మధ్యవర్గములో నరేంద్రమండలిసభ్యులు సహాయక డిప్యూటీ పరిషత్ మెంబరు మహారాజా సర్ సింగ్——జీ యున్నారు

ప్రభువుగారు భారతసహింపదిన మహారాజా సర్ సజ్జన్ సింగ్ గారు ౧౮౮౦ జనవరిలో జన్మించిరి ౧౮౯౩ జనవరిలో సింహాసన మెక్కిరి

నేపాళములో భూకంపము

ఇప్పటి భూకంపమువలన రెండుమూడురోజులు నేపాళ రాజ్యముయొక్క స్థితి ఏమాయెనోయని ఆందోళనగా నుండెను. ఇప్పుడు నేపాళమునకు చాలాకష్టము సంభవించినట్లు తెలియుచున్నది ముఖ్యమైన మూడు పట్టణములు, కట్మండు, భట్గాం, పటన్ మొదలైనవి అధికముగా ఊగింపబడినది ఆపట్టణములలో కట్టడములన్నియు కూలిపోయినవి మరణములుకూడా చాలా ఎక్కువగా నున్నట్లు తెలియుచున్నది. ఇప్పుడు జనము గుడారములలోనో ఏషెడ్లలోనో బయలులలోనో కాలము గడుపుచున్నారట రాజకుటుంబములో ఎవరికిగాని ఏప్రమాదము గాని సంభవించలేదట. అయితే రాజ్యమందు పెద్దపెద్ద జాగీర్దారులు ధనికులకు చాలా నష్టము కలిగినది నేపాళ ప్రభుత్వమువారి రైలుమార్గము పూర్తిగా నష్టమైనదట రైళ్లు నడుచుచుండుట లేదట

బికనీరు కుట్రకేసు తీర్పు

బికనీరు కుట్రకేసు అని కొంతకాలమునుండి వినబడుచుండిన కేసులో జనవరి ౧౫వ తేదినాడు బికనీరు సెషన్సుకోర్టులో తీర్పు చెప్పబడెను, ఈకేసు విచారణ రెండుసంవత్సరములకాలము జరిగినది తీర్పు ౫౦౦ పేజీలున్నది కాబట్టి జడ్జిగారు శిక్షలను మాత్రమే చదివిరి

సత్యనారాయణకు ౧౨౪ వ సెక్షను ననుసరించి ౫ సంవత్సరములున్ను, ౧౫౩ వ సెక్షను ననుసరించి ఒక సంవత్సరమున్ను, ౧౨౦ సెక్షను ననుసరించి ౬ నెలలును జైలు విధింపబడినది ఖుబంజీకి ఒక సంవత్సరమున్ను గోపాలదాస్‌జీకి ౬ నెలలున్ను ఆదెసెక్షన్లప్రకారము విధింపబడినది. స్వామి చాల్‌కు ౧౨౪ వ సెక్షన్ ప్రకారమున్ను సోహన్లాలుకు ౧౫౩ వ సెక్షన్లప్రకారమున్ను చెరి ౬నెలలు ఖైదు విధింపబడినది.

ధ్రంగధ్ర ప్రజా మహాసభ

ధ్రంగధ్ర సంస్థాన ప్రజామండల యాజమాన్యమున ధ్రంగధ్రసంస్థాన పౌరులు బొంబాయిలో కొల్బదేవిరోడ్డులో కృష్ణానివాసమువద్ద ప్రజామండల కార్యాయములో సమావేశమైరి శ్రీయుత యం ఎ. సంఘవిగారిని రానున్న ధ్రంగధ్ర ప్రజామహాసభయొక్క ఆహ్వాన సంఘాధ్యక్షునిగా యెన్నుకొనిరి ఆహ్వాన సంఘసభ్యులు నేర్పరచుటకై కమిటీ వొకదానిని నియమించిరి ఆహ్వానసంఘమువారు త్వరలో సమావేశమై మహాసభాధ్యక్షు నెన్నుకొనగలరు


బూటకము

భక్తాగ్రేసరులారా! క్షీరపండరీక్షేత్రనివాసియగు భక్త నరసింహం ఇట్లు తెలుపుచున్నారు. మనప్రాంతమున బెజవాడ గ్రామస్థులు "క్షీరపుర విరళ్ ప్రసన్న" మహాయంత్రములని విక్రయించుచున్న బిళ్లలు దేవస్థానంవారికేమియు సంబంధములేదు. యీద్రవ్యము దేవస్థానంకు చెందునదికాదు. కొన్నిగ్రామాదులలో దేవస్థానంవారే పంపిన యంత్రములు విక్రయించుచున్నారన్న విషయములు అసత్యములు.

మాఆచార్యునివాక్యమేమనగా:—విరళ్ నామమునకే మహాత్మ్యముగలదుగాని యంత్రమున కెంతమాత్రము మహాత్మ్యములేదు. ద్రవ్యము సంపాదించుకొనుటకై విరళ్ మహాయంత్రమనియు, విరళాంజనమనియు, ఎవలౌషధమనియు శేర్లిడి ద్రవ్యము సంపాదింపదగిన సులభమార్గమని యోచించి "క్షీరపురవిరళ్ ప్రసన్న మహాయంత్ర"మని విక్రయించుచున్నారు.

ఈవిక్రేయమంత్రము ల పైసలకు గిల్టువాటిలో దొరకును. ఇది దేవస్థాన సంబంధమని ఎవరు నమ్మ తలుపరాదు.

ఈ బాగ్—లింగంపల్లి } భక్త విధేయుడు
హైదరాబాదు } మా వకీలు శ్రీరామాచారి.



వింతలు విశేషములు

౭౦ ఏండ్లు నిద్రలేదు, రోగములేదు

పోర్టు యులిజబెతులో ౭౦ ఏండ్ల వయస్సుగల విలి యం ... అను ... వ్యాపారికి ౭౦ సంవత్సరములనుండి నిద్రలేదు. ... అతనికి జబ్బుగాని తూగుగాని ఏమియు రాలేదట. వైద్యులు ఈ నిద్రలేకపోవుటకు అతనిగుండె బలహీనతయే కారణమని నమ్ముచున్నారు.

పెసుదుల వ్యాపారము

... ఇప్పుడు బిరుదులు అమ్ముట శాసన నిషిద్ధమైనది ... యుద్ధమునకు ... బిరుదుగా వ్యాపారము జరుగుచుండెడిది. ... బిరుదుల ... దత్తస్వీకారము చేసి ... ౫౦ పౌనులు మొదలు ౧౦౦౦ పౌనులు పొంది తనబిరుదును వారందరికి యిచ్చెనట.

తానోడినది గెల్చినపిల్లలు

"బ్లూ ... " అను పేరుగల విత్తులు తీయబడని పందెపుగుఱ్ఱము ఒకటి ౧౮౫౦౦ గినీల (ఒక్కొ గినీ ౨౧ షిలింగులు) కు ... పందెములో పూర్తిగా ఓడినదగుటచే ... పౌండ్ల ౫ షిలింగులకు న్యూమార్కెటులో అమ్మబడెను. అయినను దానివలన పుట్టిన గుఱ్ఱములు పందెములలో గెలుపొందినవగుటచే ... పౌనులకు అమ్మబడెను.

మొసలిపొట్టలో చేప

... మొసలి నొకదానిని చంపి తెచ్చెను దానిపొట్టలో ౩ అడుగుల పొడవుగల చేపయొకటి యుండెను.

కోయ్యనుండి చెక్కెరచేయుట

జర్మనీలో ... ఒక కర్మాగారము కొయ్యనుండి చక్కెర తయారుచేయుచున్నది.

సూర్యరశ్మిలేకయే మొలకలు పెరుగుట

ఇప్పుడు మొలకలను ఇంటిలో సూర్యరశ్మి లేకుండగనే ... పెంచవచ్చును. ... మొలకలు చక్కగా ... పూలచెట్ల తొట్లలో చిన్న ... విద్యుత్ ... తగిలించుటవలన ... చెట్టుపెరుగుదలకు కారణమగుచున్నది.

... ల బానిసత్వములు

లండనులో ... ఇంగ్లీషువారు ... బానిసలుగా ... పెండ్లి ... యజమానులకు ... పత్రికలలో ... మంచి మంచి ఉద్యోగములిప్పించెదమని ఆశపెట్టి అపలల ... కొనుచున్నారట.

రంగూనులో హిందువులకు సత్కారము

అలగోనాలలో ఈపారి రంగూను ... హిందువులు ... సత్కారము చేసిరి ... ఉద్దేశముతో ... చేయుచున్నారట.

... పొలాలకు హాని

...

ఐర్లాండులో 4 లక్షలమంది ...

ఐర్లాండులో ...

లాధిమ లేదని బిల్లు వేయబడుచున్నది. ఈవిషయమై శాసనమునకు చేయబడిన ... పరిశీలించవలసినదని నిర్ధారణ చేయుటకు కోర్టువారికి ఏర్పాటు చేయబడినది.

"సి" విటమినును వేరుచేయుట

కమలాపండ్లు, నిమ్మపండ్లు మొదలగు పండ్లలో ప్రాణశక్తికి చాలా ముఖ్యములగు విటమినులు కలవనియు. అవి ఏ, బి, సి, డి, అని నాలుగు తెగలవనియు, అందులో "సి" విటమినును అన్నిటికంటె చాల ముఖ్యమైనదనియు, యింతకాలము వైద్యులు చెప్పుచుండిరి కాని ఆయా విటమినుల రకములు ప్రత్యేకముగ చూపింపబడలేదు యిప్పుడు అదియు సాధ్యమైనది.

ఒక హంగరీ ప్రొఫెసరు కేంబ్రిడ్జిలో పరిశోధనలు సలుపువాడు దానిని విడదీసి పట్టుకొనుటకై ఎంతో ప్రయత్నంచేసి మొట్టమొదట చాల కొద్దిగా వచ్చినందువల్ల పరీక్షచేసి కనిపెట్టుటకుగూడ చాలలేదు కాని ఆ ప్రొఫెసరు పట్టుదలతో ... మరల ప్రయత్నింపగా తుదకు ఆ "సి" విటమిను స్వచ్ఛముగా ... లభించెను. ప్రొఫెసరు దానితత్వమును పరీక్షించి నిర్ధారణచేసెను 1932 లో జరిగినది. అది మొదలు సంవత్సరములో ... తెల్లవర్ణకముగనుండి ... ఋజువు చేయబడినది. దీనికై ఇంగ్లండులోను, యితరదేశములలోను ప్రయత్నములు జరిగినవన్నిటి బర్మింగ్హామ్ విశ్వవిద్యాలయములో పరిశోధన సలిపిన బ్రిటిషువారు గెలిచినారు.

"డి" విటమిను కూడ మూలపదార్థమునుండి వేరుచేసినారుగాని వేరుచేసినదానితో మరల మూలపదార్థము నిర్మించుట సాధ్యపడలేదు ... "సి" విటమిను ... వ్యాధిని ... చయును.

ఎనుబోతును వేయించి చమురుతీయుట

ఒక పవిత్రమైన ... 12 ... కెలంబస్ ... ఆ ఎద్దు ... నరబలి ... ఇచ్చెను. (సుబోధిని)

గాంధిమహాత్ముని సంచారము

మహాత్ముడు గురువయ్యూరునుండి బయలుదేరి, కున్నముకులములో సన్మానపత్రము స్వీకరించి ... మహాత్ముడు ... చేరెను ... రూ ౫౦౦ లు లభించెను.

౧౫ వ తేదీన గాంధిగారు పయ్యనూరుచేరి ... బయలుదేరి గాంధిగారు ... ౧౫ వ తేదీ మధ్యాహ్నము ... సన్మానపత్రములన్నిటిని స్వీకరించెను. ... హరిజనులను ... ధర్మకర్తలను ... రూ ౧౭౦౦ లు లభించెను ... రాత్రి ... బయలుదేరెను

తెలిచ్చేరి పురపాలక సంఘమువారు సన్మానపత్రము ... సమర్పించిరి ... బహిరంగసభలో ... రూ ౬౦౦ లు ... లభించెను.

౧౬ వ తేదీ ... గాంధిగారు కల్లికోట ... సమ్మానపత్రము ... బహిరంగసభలో ... ఇచ్చిన ... రూ ... లు లభించెను మహాత్ముడు ... హరిజనులకు ... అస్పృశ్యతయను మహాపాతకము ... ఆలయములు ... పురవాసులిచ్చిన ... హరిజనులు ... మనము ... అంతరంగ శుద్ధివిషయమై ... ఘన మీ ...

వసియు, వారిని ఆటలకే అస్పృశ్యులని ... తెలిపినను ... గాంధిగారి ... సన్మానపత్రమును ... వెలలకు ... ౭౦౦ లు లభించినవి.

౧౭ వ తేదీ ఉదయమున మహాత్ముడు కల్లికోటనుంచి బయలుదేరి ౧౦ గం. లకు ... చేరెను ఈ పట్టణమునందు ... హరిజనులను, ... సవర్ణులును ... సన్మానపత్రము ... సవర్ణులు అస్పృశ్యులను ... కొనియాడి ... అత్యంత ...

౧౯ వ తేదీ మధ్యాహ్నము మహాత్ముడు కల్లికోట జామోరిను గారితో సంప్రదించి దేవాలయము ... హరిజనుల ప్రవేశమువిషయమై జామోరినుగారి ... తెలియుచున్నది.

మహాత్ముడు కల్లికోటనుండి రామనాట్టుకర ... దేవాలయమునకును ... వెళ్లెను.

మహాత్ముడు ౧౭ వ తేదీ మధ్యాహ్నము ... చలపడి ... గ్రామములనుండి ... రూ ౧౧౦, రూ ౧౧౫, రూ ౫౦, రూ ౧౫౧ లను స్వీకరించి ... అస్పృశ్యత ... హిందూమతమునకు ... మహాత్ముడు ... వెళ్లెను.

కేరళ సంచారమున మహాత్మునకు ... రూ ౧౬౫౦౦ లు లభించినవి ఒక్క కల్లికోటలో ... రూ ౭,౦౦౦ లు దొరికెను

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటన వేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారము చేయుచున్నది. ప్రకటన రేట్ల వివరములకు:— „మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45

Reg. No. M. 218

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.